తొలివార్త

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

తెలుగు దిన పత్రిక

www.epaper.tolivaartha.com

best deal

HEALTH & WEALTH

"అవకాశాలను సృష్టించడం, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడం."

We create opportunities | 9640707117 (What's up only)

ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 192 బుధవారం 18 - 11 - 2026 వెల : 4/- పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial

సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు

ఎన్వోసీ కోరిన రేవంత్ రెడ్డి

- సానుకూలంగా స్పందించిన ఛత్తీస్‌గఢ్ సీఎం
- గోదావరిపై నిర్మించిన సమ్మక్క సాగర్ బ్యారేజీకి ఎన్వోసీ ఇవ్వాలని ఛత్తీస్‌గడ్ సీఎం విష్ణుదేవ్ సాయిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు
- ఎన్వోసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు హామీ ఇచ్చారు
- ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ



తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 17 :

సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అనుమతుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాల వేగం పెంచింది. రెండు రోజుల క్రితం ప్రధాని నరేంద్ర మోదీతోనూ చర్చించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ దిల్లీ నుంచి నేరుగా రాయ్‌పూర్ వెళ్లి ఛత్తీస్‌గడ్ సీఎం విష్ణుదేవ్‌సాయితో భేటీ అయ్యారు. సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణానికి నిరభ్యంతర పత్రం ఇవ్వాలని ఛత్తీస్‌గడ్ సీఎంను రేవంత్ రెడ్డి కోరారు. ఎల్‌నినో పరిస్థితుల వల్ల తెలంగాణలో నీటి అవసరాలు పెరిగే అవకాశం ఉందని సీఎం వివరించారు. సమ్మక్క సాగర్ బ్యారేజీలో నీటిని నిల్వ చేసుకునేందుకు అనుమతి ఇవ్వడంతో పాటు ప్రాజెక్టుకు సంబంధించిన మిగిలిన అనుమతులకూ సహకరించాలని కోరారు.ఛత్తీస్‌గఢ్‌లో భూసేకరణ, పరిహారం, పునరావాసానికి అవసరమైన నిధులను నిబంధనల ప్రకారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఛత్తీస్‌గడ్ ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ఎన్వోసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు హామీ ఇచ్చినట్లు తెలంగాణ సీఎంవో తెలిపింది. ఛత్తీస్‌గడ్ ముఖ్యమంత్రిని కలిసిన బృందంలో రేవంత్ రెడ్డితో పాటు ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులు ఉన్నారు. గోదావరి నదిపై నిర్మించిన సమ్మక్క సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావాలంటే - మిగతా 2 లో

తెలంగాణ ఇచ్చింది సోనియమ్మే అయితే..

ఆత్మకథలో ఎందుకు రాయలేదు?



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- సోనియా ఆత్మకథలో తెలంగాణ ఏర్పాటు ప్రస్తావన లేదన్న కేటీఆర్
- తెలంగాణ ఇచ్చింది సోనియమ్మే అయితే సమాధానం చెప్పాలని డిమాండ్
- ఇది ప్రజల పోరాట ఫలితం.. సోనియా దయాభిక్ష కాదని స్పష్టీకరణ
- ఉద్యమ కాలం నాటి పాదయాత్రను గుర్తు చేసుకుంటూ పోస్ట్

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 17 :

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీని లక్ష్యంగా చేసుకుని సూటి ప్రశ్న సంధించారు. సోనియా గాంధీ గుండెల్లో తెలంగాణ ఉంటే, ఆమె - మిగతా 2 లో



హైదరాబాద్‌లో

రోడ్ల పండుగ

- హాజరుకానున్న 3000 మందికి పైగా దేశ, విదేశీ ప్రతినిధులు
- హైదరాబాద్‌లో ఇండియన్ రోడ్ కాంగ్రెస్ 85వ వార్షిక సదస్సు
- 19న ప్రారంభించనున్న సీఎం రేవంత్ , కేంద్ర మంత్రి గడ్కరీ
- తెలంగాణ సంస్కృతి, అభివృద్ధిని చాటేలా ప్రత్యేక ఏర్పాట్లు

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 17 :

భారత రహదారుల కాంగ్రెస్ (ఐఆర్‌సీ) 85వ వార్షిక సదస్సుకు హైదరాబాద్ నగరం వేదికైంది. ఈ నెల 19 నుంచి - మిగతా 2 లో

పోటీ కాదు, సహకారమే

మన భవిష్యత్తు

- ఆసియాన్ సదస్సులో ప్రధాని మోదీ
- భారత్ అభివృద్ధి, ఆసియాన్ శ్రేయస్సు ఒకదానికొకటి ముడిపడి ఉన్నాయన్న మోదీ
- 'యాక్ట్ ఈస్ట్' విధానంతో ఇరుపక్షాల మధ్య బంధం మరింత బలోపేతం
- వికసిత భారత్ 2047, ఆసియాన్ విజన్ 2045 లక్ష్యాలు కీలకం
- ప్రస్తుత ప్రపంచానికి శాంతి, స్థిరత్వం ఎంతో అవసరమని వ్యాఖ్య



తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 17 :

భారత్ అభివృద్ధి, ఆసియాన్ దేశాల శ్రేయస్సు ఒకదానితో ఒకటి గాఢంగా ముడిపడి ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇరుపక్షాల భవిష్యత్తును పోటీతత్వం కాకుండా సహకారం నిర్దేశించాలని ఆయన పిలుపునిచ్చారు. మనీలాలో జరిగిన 23వ ఇండియా-ఆసియాన్ సదస్సులో మోదీ ప్రసంగించారు.భారత్, ఆసియాన్ దేశాలు కలిస్తే ప్రపంచ జనాభాలో దాదాపు నాలుగో వంతు ఉంటాయని మోదీ గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో మన - మిగతా 2 లో

కెరీర్‌లో ఇది

మంచి అవకాశం

- మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల
- 60 వేల మంది ఉద్యోగులకు వాలంటరీ ఎగ్జిట్ ప్రకటించిన మైక్రోసాఫ్ట్
- భారత్, అమెరికా సహా నాలుగు దేశాల్లోని సిబ్బందికి అవకాశం
- ఏఐ విస్తరణతో పనితీరులో వస్తున్న పెను మార్పులే కారణమన్న సత్య నాదెళ్ల
- కెరీర్‌లో మార్పు కోరుకునే వారికి ఆర్థిక వెసులుబాటు కల్పించడమే లక్ష్యం
- సంస్థలో కొనసాగే వారికి సరికొత్త అవకాశాలు వస్తాయని వెల్లడి





మణుగూరులో

వరుస ప్రకంపనలు


- ఊగిన ఇళ్లు, హడలిపోయిన ప్రజలు
- మణుగూరు ప్రాంతంలో వరుసగా రెండుసార్లు భూప్రకంపనలు
- ఉదయం సమయంలో భారీ శబ్దాలు రావడంతో ఇళ్ల నుంచి పరుగులు తీసిన స్థానికులు
- భూకంప తీవ్రతపై ఇంకా అధికారిక సమాచారం విడుదల చేయని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ
- గోదావరి లోయ ప్రాంతంలో గతంలోనూ నమోదైన పలు స్వల్ప ప్రకంపనల ఘటనలు

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 17 :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పరిసర ప్రాంతాల్లో నేడు (నవంబర్ 17) వరుసగా భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ఉదయం సమయంలో స్వల్ప వ్యవధిలోనే రెండుసార్లు భూమి కంపించడంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఏం జరుగుతుందో అర్థంకాక ఇళ్ల నుంచి ఒక్కసారిగా రోడ్లపైకి పరుగులు తీశారు.స్థానికులు తెలిపిన - మిగతా 2 లో

మోదీ చాలా

'టఫ్ మ్యాన్'



- క్వాడ్ వేదికగా భారత ప్రధానిపై ట్రంప్ వ్యాఖ్యలు
- మనీలాలో జరిగిన క్వాడ్ సదస్సులో మోదీని 'గట్టి వాడు'గా అభివర్ణించిన ట్రంప్
- క్వాడ్ సమావేశంలో భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా దేశాధినేతల చర్చలు
- 85 మిలియన్ డాలర్ల వ్యయంతో ఏఐ యాక్సిలరేటర్ ప్రారంభమిస్తామన్న ట్రంప్
- సముద్ర జలాల రక్షణ కోసం 4 దేశాల సైన్యాలతో ఉమ్మడి మిలిటరీ విన్యాసాలు
- అరుదైన ఖనిజాల ఉత్పత్తిలో భారత్, జపాన్ భాగస్వామ్యాన్ని కొనియాడిన ట్రంప్

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 17 :

ఫిలిప్పీన్స్‌లోని మనీలా వేదికగా జరిగిన క్వాడ్ దేశాల సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రెండేళ్ల తర్వాత, ఆసియాన్ సదస్సు సందర్భంగా జరిగిన - మిగతా 2 లో

శబరిమలలో తిరుపతి తరహా మెగా ప్రాజెక్టు

- తిరుపతి మోడల్‌లో శబరిమల అభివృద్ధి.. కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం
- అయ్యప్ప భక్తులకు అత్యాధునిక వసతులు
- సమగ్ర మౌలిక వసతుల కల్పన
- కొచ్చి విమానాశ్రయంలో 5,000 చదరపు అడుగుల్లో ప్రత్యేక సేవా కేంద్రం
- భక్తుల రాకను మరో 50 శాతం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం



తొలివార్త,కేరళ , నవంబర్ 17 :

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శబరిమలలో తిరుమల-తిరుపతి తరహాలో భారీ మౌలిక వసతుల ప్రాజెక్టును అమలు చేయనున్నట్లు కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీశన్ ప్రకటించారు. శబరిమలకు వచ్చే అయ్యప్ప భక్తులకు సమగ్రమైన రీతిలో అత్యాధునిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ మెగా ప్రాజెక్టును రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయం (సియాల్) ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శబరిమల యాత్రికుల సహాయ కేంద్రాన్ని (ఫెసిలిటేషన్ సెంటర్) ముఖ్యమంత్రి ప్రారంభించారు. - మిగతా 2 లో

ఏపీ వైపు దూసుకొస్తున్న

'అక్వాన్' తుపాను

- తీర ప్రాంతాలకు హెచ్చరిక!
- ఆగ్నేయ బంగాళాఖాతంలో అక్వాన్ తుపాను
- శుక్రవారం నెల్లూరు-తుని మధ్య తీరం దాటే సూచన
- తుపానుపై సీఎం చంద్రబాబు సమీక్ష, యంత్రాంగం అప్రమత్తం
- తీర ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక



తొలివార్త,అమరావతి, నవంబర్ 17 :

బంగాళాఖాతంలో ఏర్పడిన 'అక్వాన్' తుపాను ఏపీ తీరం వైపు దూసుకొస్తోంది. ఆగ్నేయ, నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఈ తుపాను.. నేటి సాయంత్రానికి తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఎస్‌డీఎంఏ) వెల్లడించింది. గడిచిన ఆరు గంటల్లో గంటకు 3 కిలోమీటర్ల వేగంతో కదులుతున్నట్లు అధికారులు తెలిపారు.ప్రస్తుతం ఈ తుపాను చెన్నైకి 610 కి.మీ, మచిలీపట్నానికి 660 కి.మీ, విశాఖపట్నానికి 670 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందని ఎస్‌డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ గురువారం (నవంబర్ 19) ఉదయానికి అతి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. శుక్రవారం (నవంబర్ 20) మధ్యాహ్నం నాటికి నెల్లూరు, తుని మధ్య తీరం దాటవచ్చని భావిస్తున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 120-130 కిలోమీటర్ల - మిగతా 2 లో

కోనసీమ ఓఎన్జీసీ బావి

మంటలు అదుపులోకి!



- కోనసీమ జిల్లా రాజోలులో అదుపులోకి వచ్చిన ఓఎన్జీసీ గ్యాస్ బావి మంటలు
- దాదాపు 10 గంటల పాటు శ్రమించి మంటలను అదుపు చేసిన నిపుణులు
- తెల్లవారుజామున 4:30 గంటల సమయంలో భారీ శబ్దంతో చెలరేగిన అగ్నికీలలు
- ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించిన సీఎం చంద్రబాబు
- పరిస్థితి అదుపులోకి రావడంతో ఊపిరి పీల్చుకున్న స్థానిక గ్రామాల ప్రజలు

ఆంధ్రప్రదేశ్‌కి ఆర్థిక

సాయం అందించండి

- ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలతో సీఎం చంద్రబాబు భేటీ
- నిర్మలా సీతారామన్‌కు సాయంపై సీఎం చంద్రబాబు విజ్ఞప్తి
- ఢిల్లీలో సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు
- రాయలసీమ హార్టీకల్చర్ హబ్ ప్రాజెక్టుపైతో పాటు పలు అంశాలపై చర్చించారు
- తుపాను నష్టాలకు ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి
- నష్టానికి సంబంధించిన నివేదికలు ఇప్పటికే పంపామని వెల్లడి



తొలివార్త,అమరావతి, నవంబర్ 17 :

ముఖ్యమంత్రి చంద్రబాబు దిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలోనే చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి ఏపీకి అందాల్సిన ఆర్థిక సాయం, రాయలసీమ అభివృద్ధికి కీలకమైన హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై కీలక చర్చలు జరిపారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు సంబంధించి ఇప్పటికే సిద్ధం చేసిన ప్రతిపాదనలను కార్యరూపంలోకి తీసుకురావాలని నిర్మలా సీతారామన్‌ను సీఎం కోరారు.వరుస తుపాన్లు, ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రం ఎదుర్కొంటున్న నష్టాలు, ఆర్థిక ఇబ్బందులను నిర్మలా సీతారామన్ దృష్టికి చంద్రబాబు తీసుకెళ్లారు. అర్నబ్, మురను తుపాన్ల వల్ల జరిగిన నష్టంపై ఇప్పటికే కేంద్రానికి సమగ్ర వివరాలు పంపామని గుర్తు చేశారు. ఎల్‌నినో పరిస్థితుల కారణంగా తలెత్తిన సమస్యలను కూడా వివరించి ఏపీకి అవసరమైన ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

సంపాదకీయం

అమెరికా ఎన్నికల్లో సాంస్కృతిక పోరాటాల్లేవ్ !



అమెరికాలో జరిగిన మధ్యంతర ఎన్నికలు 'తప్పులు సరిదిద్దుకోవటం'లో ప్రజాస్వామ్యానికున్న బలాన్ని చాటాయి. చాలామంది ఊహించినదాని కంటే ఎక్కువ మార్పునే అమెరికా ఓటర్లు చూపారు. అధ్యక్షుడు తాననుకున్నది చేయటానికి కాంగ్రెస్‌లో మెజారిటీ కీలకం. లేదంటే విదేశీ విధానాల్లో, రక్షణ, దేశ భద్రత విషయాలలో తప్ప ఎగ్జిక్యూటివ్ ఆదేశాల ఫలితాలు పరిమితంగా ఉంటాయి. తాజా ఎన్నికల తర్వాత ప్రతినిధుల సభలో డెమోక్రాటిక్ పార్టీ భారీ మెజారిటీ సాధించింది. సెనేట్‌లోనూ దాని ఆధిక్యం గణనీయంగా పెరిగింది. అధ్యక్షుడి రెక్కలు కత్తిరించారు ప్రజలు. అటు ప్రతినిధుల సభ, ఇటు సెనెట్ రెండింటి లోనూ అధికార పార్టీకి భారీ వ్యతిరేకత వ్యక్తమవటం చాలా అరుదు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత 1946, 1994, 2010లో మాత్రమే అలా జరిగింది.సరిహద్దుల్ని కట్టుదిట్టం చేసి, అక్రమ వలసల్ని ఆపుతారనే నమ్మకంతోనే ట్రంప్‌కి చాలామంది సంప్రదాయ డెమోక్రాట్ ఓటర్లు మద్దతిచ్చారు. కానీ దాన్ని క్రూరంగా, మానవ హక్కుల ఉల్లంఘనలా, ఆయా దేశాల్లో ఎన్నికైన ప్రభుత్వాధినేతల్ని అవమానించేలా మార్చి ట్రంప్ వ్యవహరించటం, వాచాలత్వాన్ని ప్రదర్శించటం అధిక శాతం అమెరికన్లకు ఆమోదయోగ్యం కాలేదు. అదేవిధంగా, ఇరాన్‌పై యుద్ధంతో అనుకున్న ప్రయోజనాలు నెరవేరకపోగా ఇంధన సంక్షోభాన్ని సృష్టించి, డీజిల్, గాసోలిన్ ధరలు పెరిగేట్టు చేసింది. అమెరికా విదేశాంగ విధానం ఆధారంగా ఆ దేశ ప్రజలు ఓటు వేయటం ప్రచ్ఛన్న యుద్ధకాలంలో కూడా అరుదు. కానీ, ఈసారి సుంకాలు, ఇరాన్ యుద్ధం పర్యవసానంగా స్థానికంగా ఇంధన ధరలు, ఇతర వ్యయాలు అధికమైనాయి. సగటు అమెరికన్లకు ఉపాధి అవకాశాలు పెరగకపోగా, వలసవిధానం అమలు తీరుతో రైతులు, చిన్నా పెద్దా సంస్థలు మానవ వనరులు దొరక్క ఇబ్బంది పడ్డాయి. వీటన్నింటికీ అధ్యక్షుడి అరాచక ధోరణే కారణమని ప్రజలు భావించారు. కంచుకోటల్లాంటి రాష్ట్రాల్లోనూ రిపబ్లికన్ పార్టీ ఓడింది. ఆఫ్రో అమెరికన్, లాటిన్ అమెరికన్ తొలిసారి గవర్నర్లుగా ఎన్నికయ్యారు. ఎనిమిది రాష్ట్రాల్లో రిపబ్లికన్‌లకు అనుకూలంగా 16 స్థానాలను ట్రంప్ పునర్విభజించినా కొత్త కాంగ్రెస్ సీట్లలో ప్రతి అయిదులో ఒకటి మాత్రమే రిపబ్లికన్లు గెలవగలిగారు. ప్రపంచ ప్రజాస్వామ్యానికి దిక్సూచిలాంటి తమ దేశం అప్రజాస్వామిక, భావోద్వేగ నిర్ణయాల బారిన పడటాన్ని సహించలేని అమెరికన్లు జాతి, మత, తెగ, వర్ణాలకు అతీతంగా ఏకమైనారు. తాము ఏ పార్టీకీ శాశ్వత ఓటర్లం కాదని, కొన్ని విలువలకి, తమ జీవితంలో బాగోగులకి అనుగుణంగా ఓటుని మార్చుకునే శక్తి ఉందని రుజువు చేశారు. ఇలా ఓటర్లు పార్టీ విధేయత కంటే విలువలు, ఉమ్మడి ప్రయోజనాలకి పెద్దపీట వెయ్యటం ప్రజాస్వామ్యం మనుగడకి, విజయానికి కీలకం. ఈ మధ్యంతర ఫలితాల తర్వాత రిపబ్లికన్ పార్టీ తిరిగి తన అంతర్గత ప్రజాస్వామ్యాన్ని సమీక్షించుకోవచ్చు. ట్రంప్ నీడ నుంచి పలువురు నేతలు బయటపడి ప్రజాస్వామ్యానికి కీలకమైన హేతుబద్ధతతో వ్యవహరించవచ్చు.ఈ ఎన్నికల్లో ఎటువంటి సాంస్కృతిక పోరాటాలూ లేవు. కేవలం అధ్యక్షుడి వ్యవహారశైలి వల్ల రోజువారీ జీవితంలో కష్టాలు పడుతున్నామన్న భావనే ప్రజల ఓటింగ్ సరళిని మార్చింది. టెక్సాస్, ఓహయో, జార్జియా లాంటి మితవాద రాష్ట్రాలన్నింటిలోనూ డెమోక్రాటిక్ పార్టీ ఘనవిజయం సాధించింది. ఫ్లోరిడాలో గవర్నరు ఎన్నికలో కేవలం 1.3శాతం ఓట్లతో డెమోక్రాట్లు ఓడారు. అమెరికన్ ప్రజల ఓటు డెమోక్రాటిక్ పార్టీలో వామపక్ష అతివాదులకు కాక, మధ్యేవాద, మితవాదులకి అనుకూలంగా పడింది. డెమోక్రాట్లు తమ పార్టీ బలాన్ని పెంచుకోవాలంటే ఈ మధ్యేవాద రాష్ట్రాలలో ప్రజలని ఆకట్టుకోవాలి. ఈ పరిస్థితి డెమోక్రాటిక్ పార్టీ భవిష్యత్తుకి, అమెరికన్ ప్రజాస్వామ్యానికి మంచి పరిణామం. అతివాదం, మితిమీరిన పక్షపాత ధోరణి, ద్వేష రాజకీయం స్థానంలో మితవాదం, మధ్యేమార్గం, ఇతర వర్గాలతో ఇచ్చిపుచ్చుకునే ధోరణి బలపడే అవకాశం ఉంది.

ఏపీ వైపు దూసుకొస్తున్న 'అక్వాన్' తుపాను

మొదటిపేజీ తరువాయి - వేగంతో గాలులు వీస్తాయని, గరిష్ఠంగా గాలి వేగం 145 కిలోమీటర్లకు చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ఉదయం అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను గమనాన్ని అడిగి తెలుసుకున్నారు. సాయంత్రానికి తుపాను తీవ్రతపై మరింత స్పష్టత వస్తుందని అధికారులు సీఎంకు వివరించారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. విపత్తుల పట్ల ఆందోళన చెందకుండా, ప్రజలకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా చూడాలన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు 'స్వర్ణ గ్రామ', 'స్వర్ణ వార్డు' సిబ్బంది ద్వారా నేరుగా సమాచారం అందించాలని సూచించారు. చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలితే తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రజలకు భరోసా ఇవ్వాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

కోనసీమ ఓఎన్జీసీ బావి మంటలు అదుపులోకి!

మొదటిపేజీ తరువాయి - డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తీవ్ర కలకలం రేపిన ఓఎన్జీసీ గ్యాస్ బావి మంటలు ఎట్టకేలకు అదుపులోకి వచ్చాయి. రాజోలు నియోజకవర్గ పరిధిలోని ఒక గ్యాస్ డ్రిల్లింగ్ బావిలో మంగళవారం తెల్లవారుజామున భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. రంగంలోకి దిగిన ఓఎన్జీసీ నిపుణుల బృందం దాదాపు 10 గంటల పాటు నిరంతరాయంగా శ్రమించి మంటలను పూర్తిగా నియంత్రించింది.నవంబర్ 17 తెల్లవారుజామున సుమారు 4:30 గంటల ప్రాంతంలో ఈ గ్యాస్ వెల్ వద్ద అకస్మాత్తుగా భారీ శబ్దం వినిపించింది. ఆ వెంటనే పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఆకాశాన్ని తాకేలా చెలరేగిన అగ్నికీలలను చూసి సమీప గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే ఓఎన్జీసీ అత్యవసర సాంకేతిక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశాయి. ప్రత్యేక పరికరాలు, నిపుణుల వ్యూహాలతో తీవ్రంగా శ్రమించి, మధ్యాహ్నం సమయానికి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.ఈ ప్రాంతంలో గ్యాస్ లీకేజీ తలెత్తిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే అప్రమత్తమైంది. ప్రమాద తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, సమీప ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో యంత్రాంగం వేగంగా స్పందించి తగిన చర్యలు చేపట్టింది.దాదాపు 10 గంటల పాటు సాగిన ఆపరేషన్ విజయవంతమై, మంటలు పూర్తిగా ఆరిపోవడంతో పరిసర గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం ఘటనా స్థలంలో పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని, నిపుణులు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నారని అధికారులు స్పష్టం చేశారు.

తెలంగాణ ఇచ్చింది సోనియమ్మే అయితే.. ఆత్మకథలో ఎందుకు రాయలేదు?

మొదటిపేజీ తరువాయి - రాసిన 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' ఆత్మకథలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రస్తావన ఎందుకు లేదని నిలదీశారు. 'తెలంగాణ ఇచ్చింది సోనియమ్మే' అని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ దయాభిక్ష కాదని, అది తెలంగాణ ప్రజల పోరాట ఫలితమని కేటీఆర్ స్పష్టం చేశారు. తాజాగా ఆయన ఎక్స్ వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు తెలంగాణ ఉద్యమ కాలం నాటి జ్ఞాపకాలను కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. ఉద్యమంలో భాగంగా 2011 నవంబర్ 16 నుంచి 21 వరకు తాను చేపట్టిన పాదయాత్రకు 15 ఏళ్ల పూర్తయినట్లు తెలిపారు.ఉద్యమ నాయకుడు కేసీఆర్ పిలుపు మేరకు ఆరు రోజుల పాటు సాగిన ఆ పాదయాత్ర తనకు ఓ గొప్ప జ్ఞాపకమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఉద్యమ చరిత్రను ప్రస్తావిస్తూ, సోనియా గాంధీపై, కాంగ్రెస్‌పై ఆయన ఈ విమర్శలు చేసినట్లు స్పష్టమవుతోంది.

మోదీ చాలా 'టఫ్ మ్యాన్'

మొదటిపేజీ తరువాయి - ఈ భేటీలో భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా దేశాధినేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీని 'టఫ్ మ్యాన్' (చాలా గట్టి వాడు)గా అభివర్ణించారు. గతంలోనూ పలు అంతర్జాతీయ వేదికలపై మోదీ 'టఫ్ నెగోషియేటర్', తనకంటే చాలా బెటర్ అని ట్రంప్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.ఈ సమావేశంలో క్వాడ్ భాగస్వామ్యాన్ని ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన కూటమిగా ట్రంప్ అభివర్ణించారు. భవిష్యత్ సాంకేతికతకు దిశానిర్దేశం చేసేందుకు 85 మిలియన్ డాలర్ల నిధులతో ప్రత్యేక 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యాక్సిలరేటర్'ను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా సముద్ర జలాల్లో నియంత్రణ సామర్థ్యాలను పెంచేందుకు నాలుగు దేశాలు కలిసి త్వరలోనే ఉమ్మడి సైనిక విన్యాసాలు నిర్వహిస్తాయని స్పష్టం చేశారు. రేర్ ఎర్త్ (అరుదైన ఖనిజాలు) ఉత్పత్తిని పెంచడంలో అమెరికాతో పాటు భారత్, జపాన్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయని, రాబోయే 10 నెలల్లో తమకు అవసరమైన అన్ని వనరులు సమకూరుతాయని ట్రంప్ ధీమా వ్యక్తం చేశారు.ఇచైనా పర్యటనలో భాగంగా జిన్‌పింగ్, పుతిన్‌లతో త్రైపాక్షిక అణు చర్చలు జరిపి ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు ప్రయత్నిస్తానని ట్రంప్ వెల్లడించారు. ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌తో భేటీకి అవకాశం ఉందని, ఇరాన్ అణ్వాయుధాలు సాధించకుండా గట్టి నిఘా ఉంచామని తెలిపారు. మరోవైపు, ఎన్విడియా జాతీయ భద్రతా ప్రతిపాదనను స్వాగతిస్తూనే, ఇటీవల రాజీనామా చేసిన జెన్సన్ హువాంగ్ తిరిగి కంపెనీ సీఈవోగా బాధ్యతలు చేపడితే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొన్నారు.

శబరిమలలో తిరుపతి తరహా మెగా ప్రాజెక్టు

మొదటిపేజీ తరువాయి - ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. కేరళలో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని విస్తృతంగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. అయ్యప్ప భక్తులు శబరిమలలో దర్శనం ముగిసిన వెంటనే వెనుదిరగకుండా, రాష్ట్రంలోని ఇతర ప్రముఖ ఆలయాలను కూడా సందర్శించేలా ఒక ప్రత్యేక నెట్‌వర్క్‌ను రూపొందిస్తున్నట్లు వివరించారు. ఈ ప్రణాళిక ద్వారా శబరిమలకు వచ్చే భక్తుల సంఖ్య సుమారు 50 శాతం మేర పెరిగే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.శబరిమల దీర్ఘకాలిక మౌలిక సదుపాయాల కల్పనపై ప్రస్తుతం కొనసాగుతున్న మండల పూజా సీజన్ ముగిసిన తర్వాత ఒక ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే వృశ్చిక మాసం సీజన్ ప్రారంభానికి ముందే అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేశామని, పంబ, సన్నిధానంలలో స్వయంగా సమీక్షలు నిర్వహించి ఏర్పాట్లను పర్యవేక్షించినట్లు ఆయన తెలిపారు.మరోవైపు, కొచ్చి విమానాశ్రయంలోని డొమెస్టిక్ అరైవల్ టెర్మినల్ సమీపంలో 5,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ భక్తులకు ఎంతో ఉపయుక్తంగా మారనుంది. ఇక్కడ శబరిమలకు నేరుగా వెళ్లే కేరళ ఆర్టీసీ బస్సుల కోసం ప్రత్యేక బుకింగ్ కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ బస్సు సర్వీసులను కూడా ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించారు.దీంతో పాటు డిమాండ్‌కు అనుగుణంగా చార్టర్డ్ బస్సులు, హెలికాప్టర్ బుకింగ్ కౌంటర్, ట్రావెన్‌కోర్ దేవస్వోం బోర్డు హెల్ప్ డెస్క్, ప్రసాదం కూపన్ కౌంటర్లను ఇక్కడ అందుబాటులో ఉంచారు. వీటితో పాటు ప్రీపెయిడ్ ట్యాక్సీ బుకింగ్, శాకాహార భోజన శాల, ఎయిర్ కండిషన్డ్ విశ్రాంతి గదులు, ఉచిత వైఫై, విమానాల రాకపోకలను ఎప్పటికప్పుడు తెలియజేసే ఫ్లైట్ ఇన్ఫర్మేషన్ డిస్‌ప్లే వ్యవస్థను కూడా భక్తుల కోసం ఏర్పాటు చేశారు. దేశ, విదేశాల నుంచి విమానాల్లో వచ్చే అయ్యప్ప భక్తులకు ఈ కేంద్రం ద్వారా ప్రయాణం మరింత సులభతరం కానుంది.

పోటీ కాదు, సహకారమే మన భవిష్యత్తు

మొదటిపేజీ తరువాయి - భవిష్యత్తును పోటీతో కాకుండా సహకారంతో తీర్చిదిద్దుకోవడం చాలా అవసరమన్నారు. రాబోయే సంవత్సరాల్లో 'వికసిత భారత్ 2047', 'ఆసియాన్ కమ్యూనిటీ విజన్ 2045' మన ఉమ్మడి ఆకాంక్షలను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.గత కొన్నేళ్లుగా తమ 'యాక్ట్ ఈస్ట్' విధానం భారత్-ఆసియాన్ సంబంధాలకు కొత్త ఊపునిచ్చిందని మోదీ తెలిపారు. తమ భాగస్వామ్యం కేవలం సాంస్కృతిక వారసత్వానికే పరిమితం కాకుండా, డిజిటల్, రక్షణ, అంతరిక్షం వంటి కొత్త రంగాల్లోకి విస్తరిస్తోందని వివరించారు. 2014 నుంచి ప్రజా సంబంధాలను బలోపేతం చేసేందుకు 100కు పైగా కార్యక్రమాలు చేపట్టామని, 250 క్విక్ ఇంపాక్ట్ ప్రాజెక్టులు ప్రారంభించామని, 10,000కు పైగా స్కిల్ బిల్డింగ్ స్కాలర్‌షిప్‌లు అందించామని పేర్కొన్నారు.ప్రస్తుతం ప్రపంచం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటోందని, శాంతి, స్థిరత్వం గతంలో కంటే ఇప్పుడు ఎంతో అవసరమని మోదీ అన్నారు. ఈ నేపథ్యంలో 'మన భవిష్యత్తును కలిసి నిర్మించుకుందాం' అనే ఈ ఏడాది సదస్సు థీమ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని చెప్పారు. ఈ సందర్భంగా, సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ రొమాల్డెజ్ మార్కోస్ జూనియర్‌కు మోదీ అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఎన్వోసీ కోరిన రేవంత్ రెడ్డి



మొదటిపేజీ తరువాయి - ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి ఎన్వోసీ కీలకంగా మారింది. ప్రాజెక్టులో నీటిని పూర్తి స్థాయిలో నిల్వ చేసినప్పుడు బ్యాక్ వాటర్ కారణంగా ఛత్తీస్ గఢ్ పరిధిలోని కొన్ని ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశాలున్నాయన్నది ఆ రాష్ట్ర అభ్యంతరం. గతంలోనూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిని కలిసి ప్రాజెక్టు వివరాలను వివరించి ఎన్వోసీ కోరారు.సమ్మక్క సాగర్ ప్రాజెక్టును మొదట కాంతనపల్లి వద్ద ప్రతిపాదించినప్పుడు ఆ ప్రాంతంలో 11,408 ఎకరాల భూమి ముంపునకు గురయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. భద్రతా మౌలిక సదుపాయాలతో పాటు 17 ఆదివాసీ గ్రామాలపై ప్రభావం పడుతుందని గుర్తించడంతో ముంపును తగ్గించేందుకు బ్యారేజీ నిర్మాణ ప్రాంతాన్ని తుపాకులగూడెంకు మార్చారు. ఐఐటీ ఖరగ్‌పూర్ అధ్యయనం ప్రకారం పూర్తి స్థాయి నీటి మట్టం వద్ద ఛత్తీస్‌గఢ్‌లో సుమారు 33 ఎకరాలు ముంపునకు గురి కానుంది. భారీ వరదల సమయంలోనూ ప్రభావిత ప్రాంతం వంద ఎకరాలకు మించదు. ఐఐటీ ఖరగ్‌పూర్ తన నివేదికను జులై 30న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి సమర్పించింది. అధ్యయనం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరిన రూ.9 కోట్ల 88లక్షలను తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్‌లోనే చెల్లించింది.ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణం పూర్తయింది. పూర్తి స్థాయి నీటి మట్టం వద్ద దీని నిల్వ సామర్థ్యం 6.94 టీఎంసీలు. కరవు ప్రభావిత, వెనుకబడిన, గిరిజన ప్రాంతాల సాగు, తాగునీటి అవసరాలకు గోదావరి జలాలను వినియోగించాలనేది ఈ ప్రాజెక్టు లక్ష్యం. సమ్మక్క సాగర్ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను వినియోగించుకుని ఎస్సారెస్పీ రెండో దశ కింద సుమారు నాలుగు లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టును స్థిరీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రామప్ప-పాకాల లింక్ కెనాల్ ద్వారా మరో 30 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రణాళిక రూపొందించారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి ఎన్వోసీ పొందితే సమ్మక్క సాగర్ నుంచి అనేక ప్రయోజనాలు పొందవచ్చని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది.

మణుగూరులో వరుస ప్రకంపనలు


మొదటిపేజీ తరువాయి - వివరాల ప్రకారం.. మల్లేపల్లి ఓపెన్ కాస్ట్ గని సమీపంలో ఉదయం 11:28 గంటల సమయంలో మొదటిసారి ప్రకంపనలు వచ్చాయి. ఆ తర్వాత కొద్దిసేపటికే, అంటే 11:40 గంటల ప్రాంతంలో మరోసారి భూమి కంపించింది. మణుగూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలైన రాజుపేట, విఠల్‌రావు నగర్, పీకే-1, బాపనకుంట, కొత్త కొండాపురంలలో ఈ ప్రకంపనల ప్రభావం స్పష్టంగా కనిపించింది. ముఖ్యంగా భూగర్భ గనులకు సమీపంలో ఉండే శివలింగపురంలో వరుసగా మూడుసార్లు భారీ శబ్దాలు వినిపించాయని, ఇళ్ల పైకప్పులు కూడా తీవ్రంగా కంపించాయని స్థానికులు చెబుతున్నారు.సాధారణంగా సింగరేణి కాలరీస్ పరిధిలోని ఓపెన్ కాస్ట్ గనుల్లో బ్లాస్టింగ్ ప్రక్రియ ప్రతిరోజూ మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో జరుగుతుంటుంది. ఆ సమయంలో వచ్చే ప్రకంపనలు, శబ్దాలకు స్థానికులు అలవాటు



పడ్డారు. అయితే, మంగళవారం ఉదయం వేళల్లోనే ఈ భారీ శబ్దాలు రావడం, భూమి కంపించడంతో ఇది సింగరేణి బ్లాస్టింగా లేక సహజంగా సంభవించిన భూకంపమా అనే దానిపై ప్రజల్లో తీవ్ర అయోమయం నెలకొంది.ఈ ప్రకంపనల తీవ్రత, భూకంప కేంద్రానికి సంబంధించి అధికారిక సమాచారం ఇంకా వెలువడలేదు. మణుగూరు పరిసరాల్లో స్థానికంగా రిక్టర్ స్కేలు కొలిచే వ్యవస్థలు అందుబాటులో లేవు. మరోవైపు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ (ఎన్‌సీఎస్) అధికారిక పోర్టల్‌లో కూడా సాయంత్రం వరకు ఈ ప్రకంపనలకు సంబంధించిన డేటా నమోదు కాలేదు.భౌగోళికంగా గోదావరి లోయ పరివాహక ప్రాంతాల్లోని ప్రాచీన ఫాల్ట్ లైన్స్ కారణంగా అప్పుడప్పుడు స్వల్ప ప్రకంపనలు నమోదు కావడం సహజమేనని నిపుణులు చెబుతుంటారు. గతంలో 2026 జూన్ నెలలో కూడా మణుగూరు పరిసరాల్లో 3.8 తీవ్రతతో భూకంపం నమోదైంది. ప్రస్తుత ఘటనపై స్పష్టత కోసం స్థానిక ప్రజలు సింగరేణి యాజమాన్యంతో పాటు జిల్లా అధికార యంత్రాంగం, సిస్మాలజీ విభాగం నుంచి వచ్చే అధికారిక ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు.

హైదరాబాద్‌లో రోడ్ల పండుగ

మొదటిపేజీ తరువాయి - నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి 3,000 మందికి పైగా రోడ్ ఇంజినీర్లు, అధికారులు, మౌలిక సదుపాయాల నిపుణులు హాజరుకానున్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ సదస్సును ప్రారంభించనుండగా, కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కూడా ప్రసంగిస్తారు.ఈ భారీ కార్యక్రమానికి ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోమవారం తెలిపారు. హైటెక్స్‌లో జరిగే ఈ సదస్సులో భాగంగా దాదాపు 400 ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. "హైదరాబాద్‌కు వచ్చే అతిథులను ఎంతో ఆత్మీయంగా స్వాగతిస్తాం. ఈ సదస్సుకు హాజరయ్యే ప్రతి ప్రతినిధికి గొప్ప అనుభూతిని పంచాలనుకుంటున్నాం. 'రైజింగ్ తెలంగాణ' కింద, బలమైన సాంస్కృతిక మూలాలున్న ఒక ఆధునిక రాష్ట్రం భవిష్యత్ రహదారులను ఎలా నిర్మిస్తోందో గర్వంగా ప్రపంచానికి చూపిస్తాం" అని మంత్రి కోమటిరెడ్డి వివరించారు.ఈ సదస్సులో భాగంగా ఏర్పాటు చేసే టెక్నికల్ ఎగ్జిబిషన్‌ను నవంబర్ 18న ప్రారంభించనున్నారు. రాష్ట్ర సాంస్కృతిక వారసత్వం, కీలకమైన మౌలిక సదుపాయాలు, రోడ్డు ప్రాజెక్టులను ప్రదర్శించేందుకు ప్రత్యేకంగా 'రామప్ప టెంపుల్ పెవిలియన్' ఏర్పాటు చేయడం విశేషం. ప్రతినిధుల కోసం వసతి, రవాణా, ఆతిథ్యం విషయంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వం ఆదేశించింది. వారికి హైదరాబాదీ వంటకాల రుచులను అందించడంతో పాటు, సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నారు. సదస్సు ముగిసిన తర్వాత నవంబర్ 22న ప్రతినిధుల కోసం ప్రత్యేక పర్యటనలు ఏర్పాటు చేశారు.1934లో ఏర్పాటైన ఇండియన్ రోడ్ కాంగ్రెస్,



దేశంలోని హైవే ఇంజినీర్ల అత్యున్నత సంస్థ. రోడ్లు, వంతెనల ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణకు సంబంధించిన ప్రమాణాలు, మార్గదర్శకాలను అభివృద్ధి చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది.

కెరీర్‌లో ఇది మంచి అవకాశం

మొదటిపేజీ తరువాయి - ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఇటీవల ప్రకటించిన భారీ వాలంటరీ ఎగ్జిట్ (స్వచ్ఛంద నిష్క్రమణ) ప్యాకేజీల వెనుక ఉన్న అసలు కారణాలను సంస్థ సీఈవో సత్య నాదెళ్ల స్పష్టం చేశారు. ఓ పాడ్‌కాస్ట్‌లో ఆయన మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో వస్తున్న పెను మార్పుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఉద్యోగులు తమ కెరీర్‌పై పూర్తి నియంత్రణ కలిగి ఉండేందుకే ఈ ప్యాకేజీలను ఆఫర్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.మైక్రోసాఫ్ట్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ వర్క్‌ఫోర్స్‌లో సుమారు 27 శాతం మందికి, అంటే దాదాపు 60 వేల మంది ఉద్యోగులకు ఈ స్వచ్ఛంద విరమణ ఆప్షన్‌ను అందుబాటులోకి తెచ్చింది. భారత్, అమెరికా, కెనడా, బ్రిటన్ దేశాల్లోని ఉద్యోగులకు ఈ ప్యాకేజీలను అందించారు. సాంకేతిక రంగంలో వస్తున్న వేగవంతమైన మార్పులకు అనుగుణంగా సంస్థను తీర్చిదిద్దే క్రమంలోనే ఈ నిర్ణయం అమల్లోకి వచ్చింది.ఈ అంశంపై సత్య నాదెళ్ల సుదీర్ఘంగా వివరణ ఇచ్చారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విస్తృతితో ఉద్యోగాలు చేసే విధానం, సంస్థలో అవసరమైన సిబ్బంది సంఖ్య పూర్తిగా మారుతున్నాయని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కొత్త ఉద్యోగావకాశాలు వచ్చినప్పటికీ, వాటి స్వభావం ఇప్పటికంటే భిన్నంగా ఉంటుందని వివరించారు. మైక్రోసాఫ్ట్ లోపల అయినా, వెలుపల అయినా ఉద్యోగులు కొత్త నైపుణ్యాలను నేర్చుకుని ఎదిగేలా ప్రోత్సహించడమే కంపెనీ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.సంస్థలో ఎలాంటి మార్పు లేకుండా ఒకే స్థాయి లేదా ఒకే రోల్‌లో ఆగిపోయామని భావించే ఉద్యోగులకు స్వతంత్రంగా నిర్ణయం తీసుకునే అవకాశం కల్పించడానికే ఈ ఎగ్జిట్ ఆఫర్లను తెచ్చినట్లు సత్య నాదెళ్ల స్పష్టం చేశారు. సంస్థ వెలుపల తమ భవిష్యత్తును వెతుక్కోవాలనుకునే



వారికి ఈ ప్యాకేజీలు ఆర్థికంగా అండగా నిలుస్తాయని తెలిపారు. ఒక సాధారణ ఉద్యోగిగా కెరీర్ ప్రారంభించి సీఈవో స్థాయికి చేరిన విషయాన్ని గుర్తుచేసుకుంటూ, ఎదుగుదల లేకుండా ఒకే పాత్రలో స్థిరపడిపోవడాన్ని తాను వ్యక్తిగతంగా కూడా ఇష్టపడనని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, సంస్థలోనే కొనసాగే ఉద్యోగులకు భవిష్యత్తులో మెరుగైన, సరికొత్త అవకాశాలను సృష్టించేందుకు కూడా ఈ ప్రక్రియ దోహదపడుతుందని కంపెనీ భావిస్తోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్త

శ్రీ సత్యసాయి లాడ్జి యజమాన్యం

ఆదివాసి యువకుడిపై పిడుగుద్దులతో దాడి

లాడ్జి ఎదురుగా యువకుడు అక్కడికక్కడే మృతి



భద్రాచలం నవంబర్ 17(తొలి వార్త) భద్రాచలం పట్టణ కేంద్రంలో రామాలయం సమీపంలో శ్రీ సత్య సాయి రెసిడెన్సి లాడ్జి లో జరిగిన ఘటన పిడుగులతో ఆదివాసి యువకుడి ప్రాణాలు తీసిన లాడ్జి యజమాన్యం.... స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... సిగ్గీ, జొమోటో లో పనిచేసే తెల్లం శరత్ (22), కుర్సం ప్రశాంత్, కీసర కార్తీక్ ముగ్గురు యువకులు సోమవారం రాత్రి పదిన్నర గంటల సమయంలో 100 గదుల సమీపంలో ఉన్న ఒక ప్రైవేట్ లాడ్జి వద్దకు రూమ్ కోసం వెళ్లారు. ఆధార్ కార్డు విషయంలో ఘర్షణ మొదలవుగా... లాడ్జి యాజమాన్యం వారు సదరు, అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలానికి చెందిన ఆదివాసి యువకులపై భౌతిక దాడికి దిగినట్లు తెలుస్తుంది. ఈ దాడిలో తెల్లం శరత్ (23) అక్కడికక్కడే కుప్పకూలగా... దాడి చేసినవారే భయంతో ఆసుపత్రికి తీసుకువెళ్లగా... శరత్ నీ వైద్యులు పరిశీలించి చూడగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు వైద్యులు కాగా ఈ విషయంపై ఇప్పటికే పోలీసులు రంగ ప్రవేశం చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. పరారీలో ఉన్న శ్రీ సత్య సాయి లాడ్జి యజమాన్యం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పిడుగులతో యాజమాన్యం చేతిలో మృతి చెందిన తెల్లం శరత్ కు న్యాయం జరగాలని, వారి కుటుంబానికి నష్టపరిహారం అందించాలని మంగళవారం నాడు భద్రాచలం పట్టణంలో ఆదివాసి జేఏసీ నాయకులు, మాల మహానాడు సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

అంగన్వాడీ సిబ్బందికి పెన్షన్ భరోసా కల్పించండి

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు ఏఐటీయూసీ వినతి



భద్రాద్రి జిల్లా నవంబర్ 17(తొలి వార్త) అశ్వాపురం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం నందు రైతు వేదికలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లలో వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలుగా ఉన్న వారికి ప్రభుత్వం చేయూత పెన్షన్లు మంజూరు చేసి ఆర్థిక భరోసా కల్పించాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. ఈ మేరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే తెలంగాణ ఎస్టి సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న టీచర్లు, హెల్పర్లలో వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు అనేక ఆర్థిక ఇబ్బందులు,ఎదుర్కొంటున్నారని తెలిపారు. అర్హులైన వారికి చేయూత పింఛన్లు మంజూరు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను కోరారు. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో ముత్యాలరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు జిల్లా సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, వరలక్ష్మి కన్స్ట్రక్షన్ అధినేత వేములపల్లి రమేష్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేర్పుల మల్లికార్జున్, సీపీఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటీయూసీ అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి రెడ్డి అరుణ, మన్నెం చిట్టి, కళావతి, పుల్లమ్మ, సుమతి, సుగుణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెంలో దశాబ్దాల ట్రాఫిక్

రోడ్డు విస్తరణకు పరిష్కారం చూపిన

ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి





భద్రాద్రి జిల్లా నవంబర్ 17(తొలి వార్త) కొత్తగూడెం పట్టణంలో దశాబ్దాల ట్రాఫిక్ సమస్యకు రోడ్డు విస్తరణను పరిష్కారం చూపిన ఎంపీ రఘురాంరెడ్డిని ఘనంగా సన్మానించిన డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు రైల్వే అధికారుల ద్వారా 20 ఫీట్ల స్థలాన్ని అప్పగింత కార్యక్రమంలో రఘురాం రెడ్డితో కలిసి పాల్గొన్న కొత్వాల కొత్తగూడెం హేమచంద్రపురం రోడ్ లో దశాబ్దాలుగా ఉన్న ట్రాఫిక్ సమస్యకు రోడ్డు విస్తరణను పరిష్కారం చూపిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ని డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, పూల బొకేలు చేతికి అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద జరిగిన కార్యక్రమంలో రైల్వే అధికారులు విస్తరణ స్థలం అగ్రిమెంట్ కాగితాలు ఎంపీకి అప్పగించి రోడ్ మార్కింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తో పాటు కొత్వాల, డిసిసి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవి ప్రసన్న, జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్పొరేటర్లు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్య సాయి రెసిడెన్సి లాడ్జి యజమాన్యంపై

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ఆదివాసి జేఏసీ నాయకులు డిమాండ్





భద్రాచలం నవంబర్ 17 (తొలి వార్త) శ్రీ సత్య సాయి లాడ్జి రెసిడెన్సి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి.తెల్లం శరత్ హత్యపై సత్వరమే విచారణ చేపట్టాలని, శ్రీ సత్యసాయి రెసిడెన్సీనీ సీజ్ చేయాలని,ఆదివాసీలపై భద్రాచలం పట్టణంలో జరుగుతున్న దాడులను అక్రుత్యాలను అరికట్టాలని, బాధిత తెల్లం శరత్ కుటుంబానికి న్యాయం చేయాలని, డిమాండ్ ఆదివాసి యువకులపై దాడి చేసిన, శ్రీ సత్య సాయి రెసిడెన్సి లాడ్జి యజమాన్యంపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, బాధిత కుటుంబానికి, సుమారు 50 లక్షలు ఆర్థిక సాయం సత్యసాయి రెసిడెన్సి యజమానియం నుంచి ఇప్పించాలని ఆదివాసి జేఏసీ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తూ భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ కి, సిఐ సట్ల రాజుకు ఆదివాసీ నాయకుల వినతిపత్రం. అందజేశారు ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, ఆదివాసి జేఏసి నాయకులు కుంచ ధర్మ శరత్, కుంజ సంతోష్, వివిధ పార్టీల నాయకులు తుడుం దెబ్బ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పించన్లు పెంచకుండా కొత్త పించన్ల పేరుతో కాంగ్రెస్ నాటకాలు.

మూడేళ్లయిన హామీ అమలు చేయని సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి.

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోట్ల శ్రీనివాసరావు.



కొణిజర్ల నవంబర్ 17 తొలి వార్త. ప్రజల్లో ప్రభుత్వం పై పెరుగుతున్న వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకు కొత్త ఫింక్షన్లో పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతుందని ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొట్ల శ్రీనివాస్ రావు విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ వృద్ధులు వితద్దులు దివ్యాంగులు బీడీ కార్మికులు తదితర వర్గాలకు ఫింక్షన్లో అందించి అండగా నిలిచారని గుర్తు చేశారు. దివ్యాంగుల పెన్షన్ రూ 4వేల నుంచి 6000 రూపాయలకు ఇతర ఫంక్షన్లో 2000 నుంచి 4000 వరకు పెంచుతామని హామీ ఇచ్చి మూడేళ్లు గడుస్తున్న అందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. అర్హులైన వృద్ధులు బీడీ కార్మికుల నుంచి దరఖాస్తుల స్వీకరించకుండా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని నిలదీశారు. కొత్త పింఛన్ల ప్రకటనలు కాకుండా ముందుగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని పెంచుతామని చెప్పిన పింఛన్ మొత్తాన్ని వెంటనే పెంచి అర్హులైన ప్రతి ఒక్కరికి ఫించను మంజూరు చేయాలని పోట్ల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ఘనంగా ప్రారంభం

క్రీడాకారులు క్రమ-శిక్షణ, పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ఎంపీడీవో జ. జలంధర్ రెడ్డి

వలిగొండ, నవంబర్ 17 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని శ్రీ వేంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తుమ్మల రామిరెడ్డి, వసంత జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న 70వ జిల్లా స్థాయి పాఠశాలల క్రీడా సమాఖ్య బాలబాలికల కబడ్డీ పోటీలు 2026--27 ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల ప్రారంభోత్సవానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన కవాతును గౌరవంగా స్వీకరించి పోటీలను ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జీవితంలోని స్ఫూర్తిదాయక సంఘటనలను వివరించారు. క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావంతో సాధన చేస్తూ తమ ప్రతిభను నిరూపించుకోవాలని



సూచించారు. అనంతరం ఎంపీడీవో జలంధర్ రెడ్డి స్వయంగా కబడ్డీ మైదానంలోకి దిగి విద్యార్థులతో కలిసి ఆటలో పాల్గొని వారిలో ఉత్సాహాన్ని నింపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమికి కుంగిపోకుండా గెలుపు కోసం నిరంతరం కృషి చేయాలని, క్రీడాస్ఫూర్తిని అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ నాయక్, మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్, వలిగొండ సర్పంచ్ కుంభం వెంకటపాపిరెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి ధనుంజయ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్.కె. రసూల్,



తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు ఉపాధ్యాయ సంఘం ప్రతినిధి అలకుంట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పోటీల నిర్వహణ కార్యదర్శిగా జి. స్వామిరాజు వ్యవహరించారు. జిల్లా స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణతో గ్రామీణ ప్రాంతాల్లోని బాలబాలికల్లో క్రీడల పట్ల ఆసక్తి పెరగడంతో పాటు, వారిలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు అవకాశం కలుగుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

651 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ చేసిన

ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి జిల్లా నవంబర్ 17(తొలి వార్త) అశ్వాపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గల రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన నూతన చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు పాల్గొని అశ్వాపురం మండలంలోని 651 మంది లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. సమాజంలోని నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పించి, గౌరవప్రదమైన జీవితాన్ని అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు



ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక,చొరవ,చూపుతున్నారని తెలిపారు. చేయూత పింఛన్లు పేద కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తాయని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పినపాక నియోజకవర్గంలోని ప్రతి అర్హులైన లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముత్యాలరావు తహశీల్దార్ సూర్య ప్రకాష్, సంబంధిత అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు, జిల్లా సీనియర్ నాయకులు,గాదే కేశవరెడ్డి బూర్గంపాడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాక రాములు, వరలక్ష్మి కన్స్ట్రక్షన్ అధినేత వేములపల్లి రమేష్, ఏఎంసి డైరెక్టర్, తెల్లం వీరభద్రం, సర్పంచులు,ఎట్టి నరేష్, మచ్చ నరసింహారావు, మడకం మూలమ్మ కొండ్రు అంజమ్మ ఏనిక ఉషారాణి,జిమ్మా రామా దేవి,తెల్లం నాగమణి ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పినపాక మండలంలో.60 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన

ఎమ్మెల్యే ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి జిల్లా నవంబర్ 17(తొలి వార్త) పినపాక మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామంలో గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. గ్రామంలో సుమారు రూ.60 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులు, నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంతో పాటు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హ్యాండ్ బోర్‌ను పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు,ప్రారంభించారు.ఈ సందర్భంగా ముందుగా గ్రామంలోని సమ్మక్క, సారలమ్మ లను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన హ్యాండ్ బోర్‌ను ప్రారంభించి విద్యార్థులకు, స్థానిక ప్రజలకు తాగునీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. అనంతరం సుమారు రూ.60 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులతో పాటు నూతన గ్రామ పంచాయతీ భవన




నిర్మాణానికి భూమిపూజ చేసి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి గ్రామంలో మెరుగైన రహదారులు, తాగునీటి సౌకర్యాలు, అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు నిర్మించి గ్రామ పరిపాలనను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , తహశీల్దార్, హౌసింగ్ ఏఈ, సంబంధిత అధికారులు, మండల అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు, బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తొలేం కళ్యాణి డైరెక్టర్ లు, ఆత్మా కమిటీ సభ్యులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అధికారులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం..!

ధర్మోజిగూడెం వాసులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

లబ్ధిదారులకు పత్రాలు అందజేసిన సర్పంచ్ జువ్వి నరసింహ



చౌటుప్పల్,నవంబర్17(తొలివార్త): నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ జువ్వి నరసింహ అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జువ్వి నరసింహ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధిని కోరుకునే పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బత్తుల శ్రీహరి,1వ వార్డు సభ్యులు ఊదరి శ్రీనివాస్,4వ వార్డు సభ్యులు రాచకొండ భార్గవ్,మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య,మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి,చేన్నోజు విజయచారి, యువజన కాంగ్రెస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు డాకోజి సతీష్,నూతన పింఛన్ల లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

కాట్రేవ్ గ్రామానికి చెందిన ఐదుగురికి

నూతన చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ

లబ్ధిదారులకు పత్రాలు అందజేసిన సర్పంచ్ బోయ మహేంద్ర మణి శరత్ కుమార్

పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం



చౌటుప్పల్,నవంబర్15 (తొలివార్త): చౌటుప్పల్ మండలం కాట్రేవ్ గ్రామానికి చెందిన ఒక వితంతువు,ఇద్దరు ఒంటరి మహిళలు, ఇద్దరు వికలాంగులు మొత్తం కలిపి ఐదుగురు లబ్ధిదారులకు నూతన చేయూత పెన్షన్ల మంజూరు పత్రాలను సర్పంచ్ బోయ మహేంద్ర మణి శరత్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.

పించన్ పొందిన లబ్ధిదారులు:

1. బోయ శంకరమ్మ 2. బోయ ఐలమ్మ 3. సుర్కంటి అంజమ్మ 4. సుర్కంటి నర్సిరెడ్డి 5. బోయ లావణ్య ఈ సందర్భంగా సర్పంచి బోయ మహేంద్ర మణి,ఉప సర్పంచి సుర్కంటి ప్రభాకర్ రెడ్డి,కార్యదర్శి శివశంకర్ గౌడ్,బోయ శరత్ కుమార్,తదితరులు పాల్గొని లబ్ధిదారులను అభినందించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని,పెన్షన్ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటామని వారు తెలిపారు.

గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో

ప్లాస్టిక్ నివారణ అవగాహన సదస్సులో పాల్గొన్న

ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాద్రి జిల్లా నవంబర్ 17(తొలి వార్త) భద్రాచలం పట్టణ కేంద్రంలో ని ప్రభుత్వ హైస్కూల్ మరియు జూనియర్ కళాశాలలో గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో "వృక్షో రక్షతి రక్షితః" అనే నినాదంతో ప్లాస్టిక్ నివారణ, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ మార్గాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, మరియు భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, ముఖ్య అతిథిగాలు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని,సాధ్యమైనంతవరకు ప్లాస్టిక్ వస్తువులకు దూరంగా ఉండాలని సూచించారు.విద్యార్థులు చిన్న వయస్సు నుంచే పర్యావరణ పరిరక్షణపై,అవగాహన,ా ఎంపొందించుకోవాలని, ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణానికి హాని,కలిగించని,ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని పిలుపునిచ్చారు. మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హైస్కూల్ మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, పట్టణ ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

20వ వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనులు

పారంభించిన కౌన్సిలర్ ఎండి.హన్నుభాయ్



చౌటుప్పల్,నవంబర్17 (తొలివార్త): చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ. 4 లక్షలతో గతంలో మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ శంకుస్థాపన చేయడం జరిగింది.అట్టి పనులను మంగళవారం స్థానిక కౌన్సిలర్ ఎండి.హన్నుభాయ్ పనులను ప్రారంభించారు.నిధులను కేటాయించేందుకు సహకరించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి,నిధులను మంజూరు చేసిన మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీలకతీతంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని కౌన్సిలర్ ఎండి.హన్నుభాయ్ అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ వహీదుద్దీన్,20 వార్డు అధ్యక్షులు ఊడుగు వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి విషయంలో భగ్గుమన్నరైతాంగం

తుమ్మల చెరువును పూర్తిస్థాయిలో నింపాలి.

ఈఈ తెల్లం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేసిన రైతులు

అశ్వాపురం నవంబర్ 17(తొలి వార్త) రాబోయే రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యత,రబీ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు మొండికుంట,గ్రామపంచాయతీ కార్యాలయంలో నీటిపారుదల శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన అవగాహన సమావేశం రసాభాసగా ముగిసింది.సమావేశంలో అధికారులు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రభుత్వం, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తుమ్మల చెరువు ఆయకట్టుకు రబీ సాగు కోసం సాగునీరు అందించే అవకాశం లేదని స్పష్టం చేయడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.సీతారామ ప్రాజెక్టుకు జన్మస్థలమైన ఈ మండలానికి సాగునీరు, అందించకుండా, తుమ్మల చెరువును నింపకుండా, మారెళ్లపాడు మోటార్లను బంద్ చేసి నీటిని ఎలా తరలిస్తారని రైతులు అధికారులను ప్రశ్నించారు.తుమ్మల చెరువును పూర్తిస్థాయిలో నింపాల్సిందేనని,రబీ వరి పంటకు సాగునీరు అందించాల్సిందేనని



పట్టుబట్టారు.చెరువుకు ఉన్న మూడు ప్రధాన కాలువల్లో కేవలం ఒక కాలువ క్రింద వున్న ఆయకట్టుకు మాత్రమే సాగునీరు అందించాలని కోరామని,ఆయకట్టు రైతులందరం కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేసుకున్నామని రైతులు తెలిపారు.ఇప్పటికే విత్తన ధాన్యం కొనుగోలు చేసి, నారుమళ్లు కూడా సిద్ధం చేసుకున్నామని,ఈ పరిస్థితుల్లో సాగునీరు అందించలేమని చెప్పడం ఎంతవరకు సమంజసమని అధికారులను,నిలదీశారు.రైతుల ఆగ్రహం కట్టలు తెంచుకోవడంతో సమావేశం వాడీవేడిగా మారి చివరకు రసాభాసగా ముగిసింది.దీంతో సాగునీటి సమస్య ఈఈ కార్యాలయానికి చేరింది.రైతులు ఎస్‌ఆర్‌ఎల్పీ ఈఈ కార్యాలయానికి చేరుకుని ఈఈ తెల్లం వెంకటేశ్వర్లును కలిసి తుమ్మల చెరువును పూర్తిస్థాయిలో నింపి, ఆయకట్టు పరిధిలోని రబీ పంటలకు సాగునీరు అందించాలని కోరుతూ వినతిపత్రం,అందజేశారు.రైతుల విజ్ఞప్తిపై ఈఈ సానుకూలంగా, స్పందించారు .సమస్యను, ఉన్నతాధికారులు, ప్రభుత్వ,దృష్టికి,తీసుకెళ్లి, సాగునీరు అందించేలా కృషి చేస్తానని హామీ ఇవ్వటంతో రైతులు శాంతించారు.రబీ సాగు కోసం ఇప్పటికే సన్నద్ధమైన రైతులకు సాగునీరు అందుతుందా లేదా అన్నది అధికారుల తదుపరి నిర్ణయంపై ఆధారపడి ఉండటంతో ఆయకట్టు రైతుల్లో ఉత్కంఠ నెలకొంది.ఈ కార్యక్రమంలో రైతు సంఘాల ప్రతినిధులు,మర్రి, మల్లారెడ్డి,తోకల, వీరయ్య,బద్దం,శంభారెడ్డి, తుక్కాని రామిరెడ్డి,స్వర్గం రాఘవులు,బొక్కా,రవీందర్,తెల్లం నాగేశ్వరరావు,వేల్పుల వెంకన్న,సతీష్,తదితరులు సమావేశం నందు అధికారులు ఏడిఏ తాతారావు ఏవో చటర్జీ, ఇరిగేషన్ డిఈ రమేష్ బాబు, కృషి,విజ్ఞాన,కేంద్రం,శాస్త్రవేత్తలు, ఏఈఓ లు, ఇరిగేషన్ ఏఈ ఆయకట్టు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు అఖిలపక్ష సమావేశం

ప్రజల సహకారంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు

హాజరైన వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు,అధికారులు,





సూర్యాపేట (నేరేడుచర్ల)నవంబర్ 17తొలి వార్త నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడం, పట్టణంలో రహదారి భద్రతను మెరుగుపరచడం, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేపట్టడం లక్ష్యంగా ఈరోజు గౌరవ చైర్మన్ శ్రీ కొణతం వెంకట రెడ్డి గారి అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గౌరవ వైస్ చైర్మన్ శ్రీ నూకల సందీప్ కుమార్ రెడ్డి గారు, గౌరవ కౌన్సిలర్లు, గౌరవ కో-ఆప్షన్ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపార సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు గౌరవ కమిషనర్ శ్రీ చెన్నబోయిన నాగరాజు గారు, గౌరవ **SI** శ్రీ **CH**.గోపాల్ రెడ్డి గారు, గౌరవ తహశీల్దార్ శ్రీ సురిగి సైదులు గారు, గౌరవ హైవే ాజు గారు పాల్గొని పట్టణంలోని ప్రధాన రహదారులు, కూడళ్లు, మార్కెట్ ప్రాంతాల్లో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి పలు సూచనలు చేయడం జరిగింది. ప్రధాన రహదారులపై వాహనాల పార్కింగ్ క్రమబద్ధీకరణ, రహదారులపై ఆక్రమణల తొలగింపు, పాదచారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై చర్చించారు. పట్టణ అభివృద్ధి, ప్రజల సౌకర్యం, రహదారి భద్రత దృష్ట్యా అన్ని రాజకీయ పార్టీలు, వ్యాపారులు, ప్రజలు సమన్వయంతో సహకరించాలని సమావేశంలో కోరడం జరిగింది. ట్రాఫిక్ సమస్యల శాశ్వత పరిష్కారానికి సంబంధిత శాఖల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. ట్రాఫిక్ నియంత్రణ అనేది కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత కూడా. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరడమైనది.

కల్లాల్లోనే వరిదాన్యం.. కొనుగోళ్లు ఎక్కడ..?

పిఎసిఎస్,మార్కెట్ యార్డుల్లో వరిదాన్యం కొనుగోళ్లు జరగడం లేదు

నెల రోజులుగా కల్లాల్లోనే ధాన్యం.. రైతులకు తీవ్ర ఆవేదన...!

దళారులకు,మిల్లర్లకు తక్కువ ధరకు అమ్ముకునే దుస్థితి

చౌటుప్పల్,నవంబర్ 17(తొలివార్త): చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు మండల పరిధిలో వరిదాన్యం కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.వరి కోతలు ప్రారంభించి, పండిన పంటను కల్లాలలో వేసి నెల రోజులు పైన అవుతుంది.అదేవిదంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కూడా దాదాపు 20 రోజులు పూర్తి కావస్తుంది.కానీ ఇంతవరకు పిఎసిఎస్ మరియు వ్యవసాయ మార్కెట్ యార్డుల వద్ద వరి దాన్యం కాంటాలు వేసి,కొనుగోళ్లు చేసిన దాఖలాలు కనబడడం లేదని అన్నారు.భూగర్భ జలాలు లేక కాంగ్రెస్



ప్రభుత్వం కరెంటు సరిగా ఇవ్వలేక పంట ఎండిపోగా,కొందరు రైతులు ట్యాంకర్లతో నీళ్లు పోసి అరకొరగా పండించిన పంటను మార్కెట్ యార్డుకు తీసుకువస్తే అక్కడ కొని నాధుడే లేకపోయే అని రైతు ఆవేదన చెందుతున్నాడు.విధిలేక దళారులను ఆశ్రయించి పండిన పంటకు గిట్టుబాటు ధర రాక మిల్లర్లను బ్రతిమిలాడి అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది.త్వరలో మరొక తుఫాను రాబోతుందని వాతావరణ శాఖ సాంకేతాలు వెల్లడించిందని,అది విన్న రైతులు కల్లాలలో పోసిన ధాన్యాన్ని ఎత్తుకొని పోయి మిల్లర్లకు తక్కువ ధరలకు అమ్ముకుంటున్నట్లు సమాచారం.వడ్లు కొనలేని ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని రైతులు ఆవేదన చెందుతున్నారు.తుఫాను రాకముందే రైతుల కష్టాన్ని గుర్తించి వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలని బిఆర్ఎస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు.లేనిచో రైతులందరినీ కలుపుకొని తదుపరి కార్యాచరణ ఉంటుందని హెచ్చరించారు.

సిఐ సిహెచ్ ఎల్లయ్య ఆధ్వర్యంలో

మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో విస్తృతంగా వాహనాలు తనిఖీలు



భద్రాద్రి జిల్లా నవంబర్ 17(తొలి వార్త) అశ్వాపురం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రధాన సెంటర్ వద్ద మంగళవారం సాయంత్రం అశ్వాపురం సీఐ సిహెచ్. ఎల్లయ్య ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అటుగా వెళ్తున్న ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలను ఆపి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగానే ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బి శాంతి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోచంపల్లి పరిధిలో 1,080 మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరు

లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలు అందజేసిన

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

పోచంపల్లి, నవంబర్ 17 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఇందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం, మున్సిపాలిటీ పరిధిలో 1,080 మందికి నూతనంగా చేయూత పింఛన్ల మంజూరయ్యాయి. ఈ సందర్భంగా పోచంపల్లి పట్టణంలోని బాలాజీ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని నూతనంగా పింఛన్ల మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు నూతన పింఛన్ల మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పోచంపల్లి మండలం, మున్సిపాలిటీ పరిధిలో 1,080 మందికి పింఛన్లు మంజూరు కావడం సంతోషకరమని, ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదలకు అండగా





ఉంటుందని భరోసా ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పటికీ అర్హులైన అనేకమందికి పింఛన్లు అందించడంలో నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రజా ప్రభుత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసం ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల ద్వారా స్పష్టమవుతోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కేవలం హామీలకే పరిమితం కాకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భువనగిరి నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, వైస్ చైర్‌పర్సన్ కొయ్యడ రజిని-శ్రీనివాస్, పోచంపల్లి, జూలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, కళ్లెం రాఘవరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్రి నర్సింహారెడ్డి, అంబరీష్ రెడ్డి, సామా మధుసూదన్ రెడ్డి, పోచంపల్లి మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, వంగూరి పాండు, సహకార సంఘాల ఉపాధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, నూతన పింఛన్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

దేవలమ్మ నాగారంలో పెన్షన్ల పండుగ!

47 మందికి ఆసరా పెన్షన్లు

సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగాపత్రాల పంపిణీ!



చౌటుప్పల్,నవంబర్ 17(తొలివార్త): చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో మంగళవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్హులైన 47 మందికి పెన్షన్లు అందజేశారు.గ్రామంలోని పేద,బలహీన వర్గాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పెన్షన్లు లబ్ధిదారులకు ఎంతో భరోసా కల్పిస్తున్నాయి.ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.వితంతువులు,వికలాంగులు,చేనేత, గీత కార్మికులు ఎవరూ ఇబ్బంది పడకుండా వారికి రావాల్సిన పెన్షన్ సకాలంలో అందేలా కృషి చేస్తామని తెలిపారు.గ్రామ అభివృద్ధితో పాటు,పేదల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

లబ్ధిదారుల వివరాలు :

వితంతువులు24 మందివికలాంగులు 17 మందినేత కార్మికులు,4 మంది,తాటి గీత కార్మికులు 2 మంది మొత్తం లబ్ధిదారులు 47 మందిపెన్షన్ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న పెన్షన్ రావడంతో తమ కుటుంబానికి ఎంతో ఆసరాగా ఉంటుందని చెప్పారు.ఈ సందర్భంగా సర్పంచ్ కు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సభ్యులు,గ్రామ పెద్దలు,వివిధ వర్గాల ప్రజలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



మేడిపల్లి, నవంబర్ 17; (తొలి వార్త) మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్‌లో అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సీనియర్ నాయకులు పప్పుల అంజి రెడ్డి,వజ్రేష్ యాదవ్ సహకారంతో మంజూరైన చెక్కులను పప్పుల అంజి రెడ్డి లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆపద సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమకు ఆర్థిక భరోసా కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

అంకిరెడ్డిగూడెంలో 44 మందికి నూతన ఆసరా పెన్షన్ పత్రాల పంపిణీ!

దామెర బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా

చేయూత పింఛన్ కార్యక్రమం

ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి

రాజగోపాల్ రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ చేతుల మీదుగా

లబ్ధిదారులకు పత్రాల అందజేత

చౌటుప్పల్,నవంబర్ 17(తొలివార్త): చౌటుప్పల్ మండలం దామెర గ్రామ పరిధిలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నూతన చేయూత పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం పాల్గొన్నారు.వారితో పాటు సీఈఓ శోభారాణి, చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, ఆర్డిఓ వి. శేఖర్ రెడ్డి, తాసిల్దార్ బి.మీరాబాయి,



ఎంపీడీవో సందీప్, మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్ నాయక్,నారాయణపురం-చౌటుప్పల్ మండల స్థాయి అధికారులు,రెండు మండలాల సర్పంచులు,చౌటుప్పల్ కౌన్సిలర్లు హాజరయ్యారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగంగా అంకిరెడ్డిగూడెం గ్రామపంచాయతీకి చెందిన గీత కార్మికులు,చేనేత కార్మికులు,వితంతువులు,వికలాంగులు సుమారు 54 మంది దరఖాస్తు చేసుకోగా,ప్రస్తుతం ఈరోజు 44 మందికి పింఛన్ మంజూరైంది.అంకిరెడ్డిగూడెం సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్ పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ ఇప్పించుటకు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.మిగిలిన అర్హులకు కూడా త్వరలోనే పింఛన్ వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు.శ్రీప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలన్నదే తమ లక్ష్యమని అన్నారు.పింఛన్ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.తమ కుటుంబాలకు ఈ పింఛన్ ఎంతో ఆసరాగా ఉంటుందని చెప్పి,ప్రభుత్వానికి, సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగాపురం పాండు గౌడ్,పంచాయతీ కార్యదర్శి, శివాజీ కారోబార్,చేయూత పింఛన్ లబ్ధిదారులు,గ్రామ మహిళలు, పెద్దలు,వివిధ పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం

క్లీన్ రైస్ బయో బెంగళూరు సహకారంతో

కృషి విజ్ఞాన కేంద్రం రైతులకు ప్రత్యేక సమావేశం

జీవామృతం తయారీ విధానంపై ప్రత్యేక శిక్షణ

భద్రాద్రి జిల్లా బూర్గంపాడు నవంబర్ 17 (తొలివార్త)
బూర్గంపాడు మండలం సోంపల్లి లో జరిగిన రైతులు ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతులను అలవర్చుకొని అధిక దిగుబడులతో పాటు తక్కువ పెట్టుబడితో మెరుగైన లాభాలు పొందాలని కృషి



విజ్ఞాన కేంద్రం, క్లీన్ రైస్ బెంగళూరు సంస్థల ప్రతినిధులు



సూచించారు. బూర్గంపాడు మండలానికి చెందిన ఉత్తమ రైతు గాదె నర్సిరెడ్డి పొలంలో రైతుల సమావేశం నిర్వహించి ప్రకృతి వ్యవసాయ సాగుపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత, సేంద్రియ పద్ధతుల్లో పంటల సాగు, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ముఖ్యంగా జీవామృతం తయారీ విధానంపై ప్రత్యేక అవగాహన కల్పించారు. జీవామృతం తయారీకి అవసరమైన పదార్థాలు, వాటి మోతాదులు, తయారుచేసే పద్ధతి, పంటలకు వినియోగించే విధానాన్ని క్షేత్రస్థాయిలో వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా భూసారాన్ని పెంపొందించడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని, ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులను సాధించవచ్చని తెలిపారు. రైతులు సంప్రదాయ ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై ఆసక్తి పెంచుకొని వాటిని తమ పొలాల్లో అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోక్లీన్ రైస్ బయో ప్రతినిధి శ్రీనివాస్, కృషి విజ్ఞాన కేంద్రం భరత్, ఏడీఏ తాతారావు, బూర్గంపాడు ఏవో శంకర్, రైతు పాపారావు, ఉత్తమ రైతు గాదె నర్సిరెడ్డి, మహిళా రైతు ప్రశాంతి హేమచంద్రపురం, పుష్ప వెంకటాపురం, హంస మోరంపల్లి బంజర తదితర రైతులు అధిక సంఖ్యలలో పాల్గొన్నారు.

చేనేత భవనంలో బొట్టు రాజు 23 వ వార్డు కౌన్సిలర్ ను శాలువాతో సన్మానం చేసిన చేనేత పారిశ్రామిక అధ్యక్షుడుచెన్న రవి



నిజామాబాద్ జిల్లా: ఆర్మూర్, తొలి వార్త నవంబర్ (17) ఆర్మూర్ చేనేత పారిశ్రామిక సహకార సంఘంలో బొట్టు రాజు 23 వ వార్డ్ కౌన్సిలర్ ను ఆర్మూర్ చేనేత పారిశ్రామిక సహకార సంఘానికి విచ్చేసి ఉత్పత్తులను పరిశీలించి ఈ విధంగా చేనేత సహకార సంఘాని గురించి మాట్లాడినారు చేనేత వస్త్రాలు ధరించండి పర్యావరణాన్ని కాపాడండి కరెంట్ అవసరం లేదు. చేనేత మగ్గం చేత్తో నడుస్తుంది, ఫ్యాక్టరీలాగా కరెంట్, డీజిల్ వాడదు కాలుష్యం ఉండదు కెమికల్ తక్కువ మిల్లు బట్టల్లో ఎక్కువ కెమికల్ రంగులు వాడతారు. చేనేతలో సహజ రంగులు ఎక్కువ వ్యర్థాలు ఉండవు ఫ్యాక్టరీ వ్యర్థాలు నదుల్లో కలవవు 100% సహజం పత్తి, పట్టు లాంటి సహజ పదార్థాలతో తయారవుతుంది, ప్లాస్టిక్ (పాలిస్టర్) కాదు సింపుల్ గా మీరు ఒక చేనేత చీర కొంటే, ఒక చెట్టు నాటినంత పుణ్యం, ఒక కాలుష్య ఫ్యాక్టరీని ఆపినంత మంచి. ఇది గాంధీజీ కూడా చెప్పిన సందేశమే ఖాదీ ధరించండి చేనేత వస్త్రాలను వాడుదాం పర్యావరణాన్ని కాపాడుదాం, ఆరోగ్యాన్ని కాపాడుకుందాం, కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం చేనేత ను ప్రమోట్ ఇద్దామని వివిధ అధికారిక కార్యక్రమంలో తెలుపుతున్నారు. ఇలా తనవంతుగా చేనేతను ప్రమోషన్ దిశగా మాట్లాడినారు. ఆర్మూర్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు చెన్న రవికుమార్ వారి సంఘంలో ఉత్పత్తి అయినటువంటి చేనేత శాలువాతో ఘనంగా చేనేత భవనంలో బొట్టు రాజు 23 వ వార్డ్ కౌన్సిలర్ ని సన్మానించినారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులు పంపిణీ..



నూతనకల్, నవంబర్ 17 తొలి వార్త పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలవడం అభినందనీయమని నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ పేర్కొన్నారు.మంగళవారం మండల కేంద్రానికి చెందిన యువ రైతు,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఇమ్మారెడ్డి రాజ బహదూర్ రెడ్డి జన్మదినం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలోని సిబ్బందికి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, నాయకులు మేడిపల్లి అశోక్, కారోబార్ శంభయ్య,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ మండలంలో 656 మందికి నూతన చేయూత పింఛన్లు

అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

బీబీనగర్, నవంబర్ 17 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలో నూతనంగా 656 మందికి చేయూత పింఛన్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని, అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఎన్నో రోజులుగా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు ఈ మంజూరుతో ఆర్థిక భరోసా లభించనుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పింఛను అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించేందుకు దోహదపడే భరోసా అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం



చూపకుండా కాలయాపన చేశారని, అర్హులైన అనేకమంది సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకే సంక్షేమ ఫలాలను తీసుకెళ్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలు, అర్హతలకు అనుగుణంగా సంక్షేమ పథకాల అమలును కొనసాగిస్తామని, భువనగిరి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్



పొట్టోల శ్యామ్ గౌడ్, స్థానిక సర్పంచ్ పంజాల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోలి పింగల్ రెడ్డి, గడ్డం బాల్ రెడ్డి, బసవయ్య, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, బాలకృష్ణ, ఆగమయ్య గౌడ్, పంజాల వెంకటేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు టంటం రాఘవేంద్ర, మండల గ్రంథాలయ చైర్మన్ పంజాల దయానంద్ గౌడ్, పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు, డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

వారాల వారి రిసెప్షన్ వేడుకకు హాజరైన

మాజీ జడ్పీటీసీ కామరెడ్డి శ్రీలత దంపతులు



భద్రాద్రి జిల్లా బూర్గంపాడు నవంబర్ 17 (తొలివార్త) భద్రాచలం మండలం కె కె ఫంక్షన్ హాల్ నందు సారపాక గ్రామ పంచాయతీ వాస్తవ్యులు వారాల రామకృష్ణ - మల్లీశ్వరి దంపతుల కుమారుడు క్రాంతి కుమార్ - రోహిణి ల రిసెప్షన్ వేడుకకు హాజరై నవ వధువరు లకు అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బూర్గంపాడు మండల మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత -రామకొండారెడ్డి దంపతులు. వారితో పాటు పిఎసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాస రావు, సీనియర్ నాయకులు గోనె దారుగా, బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, తాళ్లగొమ్ముూరు వార్డ్ మెంబర్ చల్లకోటి జ్యోతి- పూర్ణ చందర్ దంపతులు, వారాల కనకరావు ,విజయ్, మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు

పదేళ్లుగా పెన్షన్లకు నోచుకోని అర్హులకు నేడు పెన్షన్లు

నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు...



భద్రాద్రి జిల్లా బూర్గంపాడు నవంబర్ 17 (తొలివార్త) అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపాడు మండల కేంద్రంలో స్థానిక మార్కెట్ యార్డులో ఎంపీడీవో జమలారెడ్డి అధ్యక్షతన జరిగింది. మంగళవారం నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా వివిధ కారణాలతో పెన్షన్లు పొందలేక ఇబ్బందులు పడుతున్న అర్హులైన పేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతనంగా పెన్షన్లు మంజూరై అందుతుండటం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. ఎన్నో ఏళ్లుగా పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న వితంతువులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా 846 మంది లబ్ధిదారులకు పెన్షన్లు మంజూరు అయ్యాయని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అనేక పథకాలను అమలు చేస్తోందని వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, పేదలకు సన్నబియ్యం పంపిణీ, అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు, నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్లు వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ఏదో ఒక పథకం ప్రతి ఇంటికి చేరుతోందని, కులం, మతం, ప్రాంతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందాలన్నదే తమ ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వ పథకాలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా అర్హులైన పేదల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. పెన్షన్ అనేది వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, వారి రోజువారీ అవసరాలకు అండగా నిలిచే భరోసా అని అన్నారు. గతంలో పెన్షన్లు అందని అర్హులకు నేడు పెన్షన్లు అందుతుండటంతో వారి కుటుంబాల్లో ఆనందం వ్యక్తమవుతోందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హత ఉన్నప్పటికీ ఏ కారణంతోనైనా ప్రభుత్వ పథకాల లబ్ధికి దూరమైన వారి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. పేదల సంక్షేమం, ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కె ఆర్ కె వి ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతురెడ్డి వెంకటేశ్వర రెడ్డి, బూర్గంపాడు సర్పంచ్ మంద నాగరాజు, కృష్ణ సాగర్ సర్పంచ్ తాటి వాణి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ వైస్ ప్రెసిడెంట్ బుయ్యని

శివకుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు.





కుత్బుల్లాపూర్ నియో జకవర్గం, నవంబర్ 17,తొలి వార్త ప్రతి నిధి. ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ బుయ్యేని శివకుమార్ తన జన్మదినాన్ని పురస్కరించు కొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మరియు టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి శివకుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, యురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.స్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో మాజీ వైస్ కౌన్సిలర్ కటకం జయరాం,గిరినగర్ డివిజన్ అధ్యక్షులు బుదానా కానక రావు, హమ్మి రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

సారపాకలో 30 పడకల ఆసుపత్రిని నిర్మించాలి

ఎమ్మెల్యే పాయం కు సిపిఎం వినత పత్రం అందజేసిన

సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు



భద్రాద్రి జిల్లా బూర్గంపాడు నవంబర్ 17 (తొలివార్త) బూర్గంపాడు మండలంలోని సారపాక లో 30 పడకల ఆసు పత్రిని నిర్మించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వినతిపత్రం అంద జేశారు. మంగళవారం మండల కేంద్రంలోని బూర్గంపాడు లో గల వ్యవసాయ మార్కెట్ ఆవ రణ లో జరిగిన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు వినతిపత్రాన్ని అందజేసినారు.ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ సారపాక మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని తాళ్ళ గొమ్ముూరు, కొ య్యగూడెం, చుట్టుపక్కల ప్రాంతాలలో సుమా రు 50,000 మంది జనాభా నివసిస్తున్నారని ఆయన అన్నారు.ఇక్కడ ఉన్న ఐటిసి కర్మాగారం లో 6,000 మందికి పైగా కార్మికులు పనిచే స్తున్నారని,ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు, కార్మి కులు ఉన్నప్పటికీ, సారపాక పంచాయతీ పరిధిలో సరైన ప్రభుత్వ వైద్య సదుపాయం అందుబాటులో లేదని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో తరచూ జరిగే ప్రమాదాల బాధితులకు తక్షణ వైద్యం అందక ప్రాణాపాయ స్థితి ఏర్ప డుతోందని, అలాగే, కాలక్రమేణా వచ్చే సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు, కాన్సర్ వ్యాధులు ఇతర అనారోగ్య సమస్యలకు చికిత్స పొందడానికి ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని ఆయన పేర్కొన్నారు. సారపాక,చుట్టుపక్కల గ్రామాల జనాభా అవ సరాలను, కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉం చుకుని ప్రమాదాలు జరిగిన వెంటనే ప్రజలకు అత్యవసర వైద్య చికిత్స అందేలా, సారపాక పంచాయతీలో 30 పడకల ఆసుపత్రిని నిర్మిం చాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు అబీదా తదితరులు పాల్గొన్నారు.

హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామహాదేవపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 17,తొలి వార్త ప్రతి నిధి. ఉమాదేవి నగర్ కాలనీ అభివృద్ధిలో భాగంగా రోడ్ల అభివృద్ధి పనుల కోసం రూ. 60 లక్షలు, ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం రూ. 2,60,000 నిధులు మంజూరు అయ్యేలా జోనల్ కమిషనర్, ఐఏఎస్ అధికారి పింకేష్ తో చర్చించి ప్రత్యేక చొరవ తీసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి కి, 277వ మహాదేవపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి కి మా ఉమాదేవి నగర్ కాలనీ కమిటీ మరియు కాలనీ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. కాలనీలోని 8 గల్లీలలో సీసీ రోడ్ల నిర్మాణం మరియు ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం ద్వారా అభివృద్ధికి సహకరించినందుకు మరోసారి ప్రత్యేక ధన్యవాదాలు షెర్వీరాల కృష్ణమూర్తి గుప్త మరియు మహేష్ గౌడ్ ఉమాదేవి నగర్ కాలనీ కమిటీ

నిజామాబాద్ జిల్లా అంకాపూర్ లో జిల్లా ఆయిల్ పామ్ రైతుల అసోసియేషన్

అధ్యక్షులు ఏనుగు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ రైతుల అవగాహన సదస్సు



నిజామాబాద్ జిల్లా: ఆర్మూర్, తొలి వార్త నవంబర్ (17) ఈరోజు అంకాపూర్ గ్రామంలో నిజామాబాద్ జిల్లా ఆయిల్ పామ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఒక వ్యవసాయ క్షేత్రంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇట్టి అవగాహన సదస్సులో నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఏనుగు భాస్కర్ రెడ్డి మరియు జిల్లా రైతులు పాల్గొన్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో ఆయిల్ పామ్ రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య గెలలు రావడం లేదని అపోహ ఉంది. దానికి నివృత్తి చేసుకోవడానికి హైదరాబాద్ నుండి ఒక సైంటిస్ట్ ని పిలిపించాము. అతను మాకు అన్ని విషయాలు చెప్పడం జరిగింది. దానివల్ల ఆందోళన చెందొద్దని చెప్పి చెప్పాడు. కాబట్టి నిజామాబాద్ జిల్లా ఆయిల్ పామ్ రైతులందరూ యథావిధిగా నీటి సౌకర్యం, నీరు ఒక సక్రమంగా పెట్టుకోవాలి మరియు ఎరువులు కూడా సక్రమంగా టైం ప్రకారం వేసుకుంటే ఎలాంటి ఇబ్బంది లేదు. రాబోయే మూడు నెలల్లో ఇప్పుడు చలి వాతావరణంలో ఆడ గెలల శాతం పెరిగి మనకు పంట దిగుబడి వస్తాది అని చెప్పి వాళ్ళు చెప్పారు కాబట్టి రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదు. ఇంకోటి ముఖ్య విషయం ఏందంటే ఇప్పుడు ఉన్న ధర ?25,000 ప్రకటించాలని చెప్పి రైతులు డిమాండ్ చేస్తా ఉన్నాం. అలాగే ఈ ఓఈఆర్ ఎక్ట్రాక్షన్ రేషియో 20.1% ఈ వచ్చే సంవత్సరానికి ఉండాలని చెప్పి కోరుతా ఉన్నాం. అలాగే ఆయిల్ పామ్ మిల్లులు అండ్ ఫార్మర్స్ వాటా 80:20 శాతంగా చేయాలని చెప్పి గవర్నమెంట్ ని ప్రధానంగా డిమాండ్ చేస్తున్నాం. ఇట్టి విషయాలను వ్యవసాయ మంత్రి తుమ్మల దృష్టికి తీసుకపోవాలా. కాబట్టి ఇంకోటి సెంట్రల్ గవర్నమెంట్ మీద ఒత్తిడి తీసుకొచ్చి ఇంపోర్ట్ టాక్స్ ను కనీసం ఇప్పుడు 40% కు తీసుకపోవాలి, ఇప్పుడు చాలా తక్కువ ఉంది. 40% కు తీసుకపోతే విదేశాల నుంచి క్రూడ్ పామాయిల్ రాక ఇక్కడ ఉన్న ఆయిల్ పామ్ రైతుల ధరలు పెరిగి ప్రోత్సాహవంతంగా పంటలు పండిస్తారని కోరుతా ఉన్నాం.

దేవలమ్మ నాగారంలోనూతన పెన్షన్ల పండుగ..!

47 మందికి ఆసరా పెన్షన్లు

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి,సర్పంచ్ సురుగు గౌరీ

శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా పత్రాల పంపిణీ!



చౌటుప్పల్,నవంబర్ 17(తొలివార్త): చౌటుప్పల్ మండలం దామెర గ్రామ శివారులోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో చౌటుప్పల్ మరియు నారాయణపురం మండలాల ప్రజలకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంగళవారం నూతన ఆసరా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మరియు చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామ సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా గ్రామానికి చెందిన అర్హులైన 47 మందికి ఆసరా పెన్షన్లను అందజేశారు.గ్రామంలోని పేద,బలహీన వర్గాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పెన్షన్లు లబ్ధిదారులకు ఎంతో భరోసా కల్పిస్తున్నాయి.ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.. వితంతువులు,వికలాంగులు,చేనేత,గీత కార్మికులు ఎవరూ ఇబ్బంది పడకుండా వారికి రావాల్సిన పెన్షన్ సకాలంలో అందేలా కృషి చేస్తామని తెలిపారు.గ్రామ అభివృద్ధితో పాటు,పేదల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

లబ్ధిదారుల వివరాలు :



వితంతు పెన్షన్లు 24, వికలాంగులు 17,నేత కార్మికులు4,గీత కార్మికులు 2 మంది మొత్తం లబ్ధిదారులు 47 మంది పెన్షన్ పత్రాలు అందుకున్నారు.ఈ సందర్భంగా నూతన పెన్షన్ లబ్ధిదారులుజఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న పెన్షన్ రావడంతో తమ కుటుంబానికి ఎంతో ఆసరాగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సభ్యులు,గ్రామ పెద్దలు,వివిధ వర్గాల ప్రజలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

సర్పంచ్ పదవికి టెండర్ తరహా ఎంపిక నక్కలపల్లిలో రూ.25.60 లక్షల బిడ్!


నక్కలపల్లి పంచాయతీలో వినూత్నంగా సర్పంచ్ ఎంపిక

పోటీలో నిలిచిన 9 మంది అభ్యర్థులు

చీటీలో అత్యధికంగా రూ.25.60 లక్షలు రాసిన సుదర్శన్ రెడ్డి

భార్య అఖిలను సర్పంచ్‌గా ఖరారు చేసిన గ్రామస్తులు

ఈ విధానానికి చట్టబద్ధత లేదని స్పష్టీకరణ



అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలంలోని నక్కలపల్లి గ్రామంలో సర్పంచ్ పదవి ఎంపిక కోసం స్థానికులు అనుసరించిన తీరు చర్చనీయాంశంగా మారింది. గ్రామాభివృద్ధికి ఎవరు ఎక్కువ నిధులు ఇస్తారనే అంశంపై చీటీల ద్వారా సర్పంచ్ అభ్యర్థిని ఖరారు చేయడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. నక్కలపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానం ఈసారి మహిళకు రిజర్వ్ అయింది. దీంతో గ్రామానికి చెందిన పలువురు ఈ పదవిని ఆశించారు. అయితే ఎన్నికల్లో భారీగా ఖర్చు చేసే బదులు, ఆ మొత్తాన్ని గ్రామాభివృద్ధికి ఇస్తే బాగుంటుందనే ప్రతిపాదన గ్రామస్తుల మధ్య వచ్చింది. ఈ క్రమంలో సర్పంచ్ పదవి కోసం పోటీపడే అభ్యర్థులు గ్రామాభివృద్ధి కోసం ఎంత మొత్తం ఖర్చు చేయగలరో చీటీలపై రాసి డబ్బాలో వేయాలని నిర్ణయించారు. మొత్తం 9 మంది అభ్యర్థులు ఈ ప్రక్రియలో పాల్గొన్నారు. అందరూ వేసిన చీటీలను గ్రామస్తుల సమక్షంలో తెరిచి చూడగా, స్థానిక నాయకుడు సుదర్శన్ రెడ్డి తన భార్య అఖిల పేరుతో అత్యధికంగా రూ.25.60 లక్షలు ఇస్తామని రాశారు. మిగిలిన వారందరి కంటే ఈ మొత్తమే ఎక్కువగా ఉండటంతో, గ్రామస్తులంతా ఏకతాటిపైకి వచ్చి అఖిలను సర్పంచ్‌గా ఏకగ్రీవం చేసేందుకు అంగీకరించినట్లు సమాచారం. గతంలో కూడా ఇదే గ్రామంలో రూ.21 లక్షల విరాళం ప్రతిపాదనతో సర్పంచ్‌ను ఇదే తరహాలో ఎంపిక చేసినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. అయితే, గ్రామాభివృద్ధి పేరుతో నిర్వహించిన ఈ ఎంపిక విధానంపై చట్టపరమైన సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దేశంలో పంచాయతీ ఎన్నికలు పూర్తిగా ఎన్నికల సంఘం నిబంధనలు, రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టాల ప్రకారమే జరగాల్సి ఉంటుంది. గ్రామస్తులు తమ స్థాయిలో నిర్వహించుకున్న ఈ రకమైన వేలం లేదా టెండర్ విధానాలకు చట్టబద్ధమైన గుర్తింపు ఉండదు. ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల స్వీకరణ, అధికారిక పరిశీలన వంటి ప్రక్రియలు పూర్తయిన తర్వాతే ప్రజాస్వామ్యబద్ధంగా సర్పంచ్ ఎన్నిక చెల్లుబాటు

ఏపీలో ముగిసిన రెండో దశ నామినేషన్ల ఘట్టం

బరిలో 7,508 మంది అభ్యర్థులు

రాష్ట్రంలో రెండోదశ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ఘట్టం ముగిసింది

23 పట్టణ స్థానిక సంస్థలకు ఏకంగా 7,508 నామినేషన్లు దాఖలయ్యాయి

నేడు నామినేషన్ల పరిశీలన జరగనుంది



రెండోదశ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. 23 పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల బరిలో నిలిచేందుకు అభ్యర్థులు భారీగా నామినేషన్లు దాఖలు చేశారు. మూడు రోజుల్లో మొత్తం 7 వేల 508 నామినేషన్లు వచ్చాయి. చివరిరోజు కాకినాడలో భారీగా నామినేషన్లు దాఖలు కాగా, ఆమదాలవలస, తణుకు, శ్రీకాళహస్తిలోనూ రాజకీయ సందడి కనిపించింది. మరోవైపు నరసరావుపేటలో నామినేషన్ పత్రాల వ్యవహారం ఉద్రిక్తతకు దారితీసింది.రెండో దశలో నిర్వహిస్తున్న 23 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి మూడు రోజుల్లో మొత్తం 7 వేల 508 నామినేషన్లు దాఖలయ్యాయి. మేయర్, ఛైర్‌పర్సన్ స్థానాలకు 385, డివిజన్లు, వార్డులకు 7 వేల 123 నామినేషన్లు వేశారు. చివరి రోజైన సోమవారం నగరపాలక సంస్థల్లో మేయర్, డివిజన్ స్థానాలకు 1984, పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో ఛైర్‌పర్సన్, వార్డులకు 3,746 నామినేషన్లు దాఖలయ్యాయి. శ్రీకాకుళం, రాజమహేంద్రవరం, కాకినాడ, మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థలతోపాటు 19 పురపాలక సంఘాలు, నగర పంచాయతీలకు, నంద్యాల జిల్లా ఆత్మకూరులో 20వ వార్డుకు శనివారం ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సోమవారంతో ముగిసింది. అధికారులు ఇవాళ నామినేషన్లను పరిశీలించి సరైన పత్రాలు జత చేయనివి తిరస్కరించనున్నారు. 19న నామినేషన్ల ఉపసంహరణ, అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను అధికారులు ప్రకటిస్తారు.ఒక్కరోజే 114 నామినేషన్ పత్రాలు : శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస పురపాలక సంఘంలో ఛైర్‌పర్సన్, 28 వార్డు కౌన్సిలర్ స్థానాలకు కలిపి మొత్తం 154 నామినేషన్లు దాఖలైనట్లు సహాయ ఎన్నికల అధికారి, పురపాలక కమిషనర్ స్పష్టం చేశారు. సోమవారం ఒక్కరోజే 114 నామినేషన్ పత్రాలు అందాయి. కౌన్సిలర్ స్థానాలకు అందిన వాటిలో టీడీపీ తరఫున 62, వైఎస్సార్సీపీ నుంచి 60, జనసేన తరఫున 13, బీజేపీ నుంచి 5, స్వతంత్ర అభ్యర్థులుగా 8 నామినేషన్లు దాఖలయ్యాయని వివరించారు.కాకినాడ నగరపాలక సంస్థలో చివరిరోజు అభ్యర్థుల భారీగా నామినేషన్లు దాఖలు చేశారు. మేయర్ పదవికి 28 నామినేషన్లు రాగా, 66 కార్పొరేటర్ స్థానాలకు ఏకంగా 840 నామినేషన్లు దాఖలయ్యాయి. సోమవారం ఒక్కరోజే 629 నామినేషన్లు వచ్చాయి. మేయర్ పదవికి జనసేన నుంచి అత్యధికంగా 11 వచ్చాయి. వైఎస్సార్సీపీ నుంచి 5, తెలుగుదేశం, కాంగ్రెస్ నుంచి రెండేసి, దీప్రా నుంచి ఒకటి, ఇతర పార్టీల నుంచి రెండు, స్వతంత్ర అభ్యర్థులుగా ఐదుగురు నామినేషన్లు వేశారు. కార్పొరేటర్ స్థానాలకు టీడీపీ నుంచి అత్యధికంగా 282 నామినేషన్లు రాగా, వైఎస్సార్సీపీ నుంచి 202, స్వతంత్రుల నుంచి 154, జనసేన నుంచి 146, బీజేపీ నుంచి 44 నామినేషన్లు వచ్చాయి.పశ్చిమగోదావరి జిల్లా తణుకులో తొలిరెండు రోజులు ఛైర్‌పర్సన్ పదవికి ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాకపోగా, చివరిరోజు 8 నామినేషన్లు వచ్చాయి. పాలకొల్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ టీడీపీ అభ్యర్థి ఉషారాణి, కౌన్సిలర్ అభ్యర్థులను బలపరుస్తూ మంత్రి నిమ్మల రామానాయుడు బైక్ ర్యాలీతో వెళ్లి నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పురపాలక సంఘం ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. 44 వార్డులకు ఛైర్మన్ అభ్యర్థిత్వానికి 19 నామినేషన్లు, కౌన్సిలర్లకు సంబంధించి 316 నామినేషన్లు దాఖలయ్యాయి.

పదేళ్ల సర్వీసులో జీతం రూ.70 లక్షలు.. కూడబెట్టిన ఆస్తులు మాత్రం రూ.30 కోట్లు!

మొయినాబాద్ టీపీఓ గుండు వాణిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు

పదేళ్ల సర్వీసులో సంపాదించిన అధికారిక వేతనం రూ. 70 లక్షలు మాత్రమే

మార్కెట్ విలువ ప్రకారం సుమారు రూ. 30 కోట్ల అక్రమాస్తులు గుర్తించిన ఏసీబీ

అక్రమ సంపాదనను కుటుంబ వ్యాపారాలు షేర్ మార్కెట్లలోకి మళ్లించినట్లు వెల్లడి

ఎనిమిది ప్రాంతాల్లో సోదాలు నిర్వహించి స్థిర చరాస్తులను సీజ్ చేసిన అధికారులు





రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారిణి (టీపీఓ) గుండు వాణిపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసింది. పదేళ్ల సర్వీసులో ఆమె అధికారిక వేతనం రూ. 70 లక్షలు కాగా, బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం సుమారు రూ. 30 కోట్ల విలువైన అక్రమాస్తులను గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు.జీ+3 భవన నిర్మాణ అనుమతుల మంజూరు కోసం మొయినాబాద్‌కు చెందిన మహ్మద్ ఖమర్ నుంచి రూ. 75 వేలు లంచం తీసుకుంటూ సెప్టెంబర్ 30న మాజీ పంచాయతీ కార్యదర్శి ఎలమోని సుదర్శన్‌తో కలిసి ఆమె ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారు. ప్రస్తుతం చంచల్‌గూడ మహిళా జైలు రిమాండ్‌లో ఉన్న ఆమెపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసిన అధికారులు, నిర్వహించిన సోదాల్లో కళ్లు చెదిరే ఆస్తులను గుర్తించారు.హైదరాబాద్ ఆసిఫ్ నగర్‌కు చెందిన గుండు వాణి 2016లో టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్‌సీర్‌గా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించారు. అనంతరం సూపర్‌వైజర్, టీపీఓగా పదోన్నతులు పొందారు. వికారాబాద్ మున్సిపాలిటీతో పాటు మొయినాబాద్, చేవెళ్ల, శంకర్‌పల్లి మున్సిపాలిటీల అదనపు బాధ్యతలు నిర్వహించిన సమయంలో భవనాల విస్తీర్ణం, ఫ్లోర్ల సంఖ్యను బట్టి భారీగా లంచాలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.పదేళ్లలో ఆమె సంపాదించిన అధికారిక వేతనం రూ.70 లక్షలు కాగా, ప్రభుత్వ లెక్కల ప్రకారమే రూ. 6.76 కోట్ల విలువైన స్థిర, చరాస్తులను కూడబెట్టారు. ఈ ఆస్తుల మార్కెట్ విలువ రూ.30 కోట్ల వరకు ఉంటుందని ఏసీబీ అధికారులు తేల్చారు.లంచాల రూపంలో వచ్చిన అక్రమ సొమ్మును కూతురి పేరిట నెలకొల్పిన రియల్ ఎస్టేట్ సంస్థ ద్వారా ఆమె భర్త వ్యాపారంలోకి మళ్లించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అత్తాపూర్, జడ్చర్ల, జనగామ సహా ఎనిమిది ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు నిర్వహించింది. అత్తాపూర్‌లో రూ. 63 లక్షల ఫ్లాట్, రూ. 2.45 కోట్ల విలువైన జీ+2 భవనం, మహబూబ్‌నగర్ జిల్లా కోయిలకొండలో 1.10 ఎకరాల వ్యవసాయ భూమి, జడ్చర్ల, పాలకుర్తిలలో ఓపెన్ ప్లాట్లను గుర్తించారు. వీటితో పాటు మహబూబ్‌నగర్‌లోని తుల్జా భవానీ వైన్స్‌లో రూ. 50 లక్షలు, షేర్ మార్కెట్‌లో రూ.1.30 కోట్ల పెట్టుబడులు ఉన్నట్లు తేలింది. రూ. 5.47 లక్షల నగదు, బ్యాంకుల్లో రూ. 7.97 లక్షల డిపాజిట్లు, 175 గ్రాముల బంగారం, మహీంద్రా ఎక్స్‌యూవీ 700, హ్యుందాయ్ క్రెటా కార్లు, రెండు ద్విచక్ర వాహనాలను అధికారులు సీజ్ చేశారు.

అవినీతికి పాల్పడితే వేటే

అవినీతి, అక్రమాలకు పాల్పడే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవన్న కొత్త సీపీ

అవినీతి, అక్రమ నిర్బంధాలపై జీరో టాలరెన్స్ విధానం ప్రకటన

మహిళలు, వృద్ధుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశం

పోలీసులు క్షేత్రస్థాయిలో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచన

నేరాల నియంత్రణకు విడుదలైన ఖైదీలపై ప్రత్యేక నిఘా వ్యవస్థ



హైదరాబాద్ నూతన పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన మహేశ్ మురళీధర్ భగవత్, పోలీస్ శాఖలో ప్రక్షాళనకు నడుం బిగించారు. అవినీతి, అక్రమాలకు పాల్పడే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని గట్టి హెచ్చరికలు జారీ చేశారు. శాఖాపరమైన చర్యలతో పాటు, నేరం తీవ్రతను బట్టి క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఇటీవల కొందరు పోలీసు అధికారులు లంచం, బెదిరింపుల కేసుల్లో చిక్కుకున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.అవినీతి, అక్రమ నిర్బంధాలు, భూవివాదాలు వంటి సివిల్ అంశాలలో పోలీసుల జోక్యంపై 'జీరో టాలరెన్స్' విధానాన్ని అనుసరిస్తామని మహేశ్ భగవత్ తెలిపారు. తమ స్పెషల్ బ్రాంచ్ బృందాలు ఇలాంటి కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతాయని చెప్పారు. ఎవరైనా అధికారి తప్పుగా ప్రవర్తిస్తే, బాధితులు నేరుగా జోనల్ హెడ్స్‌కు ఫిర్యాదు చేయవచ్చని, ఆరోపణలు రుజువైతే సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఇటీవల అన్ని జోన్ల ఉన్నతాధికారులు, ఎస్‌హెచ్‌వోలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక ఆదేశాలు ఇచ్చారు. వృద్ధులు, మహిళలు, చిన్నారుల భద్రత, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పోలీసులు 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అవినీతి, అత్యాచారం, బెదిరింపుల ఆరోపణలపై ఏసీబీకి చిక్కిన పోలీసు సిబ్బంది రికార్డులను కూడా ఆయన సమీక్షించినట్లు ఓ సీనియర్ అధికారి తెలిపారు.పోలీసులు స్టేషన్లకే పరిమితం కాకుండా, తమ పరిధిలోని ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని భగవత్ ఆదేశించారు. ముఖ్యంగా సాయంత్రం నుంచి రాత్రి వరకు సున్నితమైన ప్రాంతాల్లో గస్తీని బలోపేతం చేయాలని సూచించారు. ఉదయం పూట గస్తీ పనితీరును సమీక్షించి, ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుని పెట్రోలింగ్ పెంచాల్సిన ప్రాంతాలను గుర్తించాలని తెలిపారు.ఇటీవల కమిషనరేట్ పరిధి శంషాబాద్, రాజేంద్రనగర్ వరకు విస్తరించడంతో బాధ్యతలు కూడా పెరిగాయని, సిబ్బంది కొరతను అధిగమించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని సీపీ పేర్కొన్నారు. వ్యవస్థీకృత నేరాలు, ముఠా కక్షలను నివారించేందుకు త్వరలోనే 'ప్రిజనర్-రిలీజ్ మానిటరింగ్ మెకానిజం'ను ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. విడుదలైన ఖైదీల సమాచారాన్ని వ్యవస్థలతో అనుసంధానం చేసి వారిపై నిఘా ఉంచుతామన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, పెండింగ్ చలాన్ల క్లియరెన్స్ ప్రక్రియను సులభతరం చేయడంపై కూడా ట్రాఫిక్ అధికారులతో ఆయన చర్చించారు. తనకు ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన భగవత్, అన్ని విభాగాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుని పోలీసింగ్‌ను మరింత మెరుగుపరుస్తానని హామీ ఇచ్చారు.

ఆన్‌లైన్ ఫార్మసీలపై 'టీజీ సేఫ్' కొరడా.. 23 మెడికల్ షాపుల లైసెన్సుల సస్పెన్షన్

నిబంధనలు ఉల్లంఘించినందుకు చర్యలు తీసుకున్న 'టీజీ సేఫ్'

టాటా 1ఎంజీ, నెట్‌మెడ్స్, అపోలో వంటి సంస్థల భాగస్వామ్య షాపులపై తనిఖీలు

మరో 9 మెడికల్ షాపులకు హెచ్చరికలు జారీ చేసిన అధికారులు

అక్రమ అమ్మకాలపై ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు

తెలంగాణలో ఆన్‌లైన్ మెడిసిన్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లతో అనుసంధానమై పనిచేస్తున్న 23 మెడికల్ షాపులపై అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను వాటి లైసెన్సులను సస్పెండ్ చేశారు. ఈ మేరకు 'తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్' (టీజీ సేఫ్) ఓ ప్రకటన విడుదల చేసింది.డ్రగ్స్ వింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు సంయుక్తంగా రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. టాటా 1ఎంజీ, నెట్‌మెడ్స్, జెప్టో, అపోలో 24/7, మెడ్‌ప్లస్ మార్ట్, ఇన్‌స్టామార్ట్ వంటి ప్రముఖ ఆన్‌లైన్ సంస్థలతో భాగస్వామ్యం ఉన్న ఫార్మసీలను లక్ష్యంగా చేసుకుని ఈ తనిఖీలు చేపట్టారు.మొత్తం 23 సంస్థల లైసెన్సులను సస్పెండ్ చేయగా, వాటిలో 15 షాపుల లైసెన్సులను తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంత వరకు రద్దు చేశారు. మరో 8 షాపుల లైసెన్సులను నిర్దిష్ట కాలం పాటు సస్పెండ్ చేశారు. నిబంధనలు సరిగా పాటించని ఇంకో 9 మెడికల్ షాపులకు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్-1940 ప్రకారం మందుల అమ్మకాలకు తప్పనిసరిగా ప్రిస్క్రిప్షన్ ఉండటం, రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ పర్యవేక్షణ, రికార్డుల నిర్వహణ వంటి అంశాలను అధికారులు పరిశీలించారు. ఎవరైనా అక్రమంగా ఆన్‌లైన్‌లో మందులు అమ్ముతున్నట్లు అనుమానం ఉంటే, తమ టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1800-599-6969కు ఫిర్యాదు చేయవచ్చని 'టీజీ సేఫ్' ప్రజలకు సూచించింది. ఈ సేవలు పనిదినాల్లో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఏపీపీఎస్సీ అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్ పరీక్ష వాయిదా

డిసెంబర్ 2న జరగాల్సిన పరీక్షను 9వ తేదీకి మార్పు

పరిపాలనా కారణాలతో వాయిదా వేసినట్లు ప్రకటించిన ఏపీపీఎస్సీ

స్థానిక సంస్థల ఎన్నికల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం

మిగిలిన తేదీల్లోని పరీక్షలు యథాతథంగా జరుగుతాయని వెల్లడి



ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఉద్యోగ అభ్యర్థులకు కీలక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు, రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్‌జీయూకేటీ)లో లెక్చరర్ పోస్టుల భర్తీకి సంబంధించిన రాత పరీక్షల షెడ్యూల్‌లో మార్పులు చేసింది. ఈ ఏడాది డిసెంబర్ 2న నిర్వహించాల్సిన కంప్యూటర్ ఆధారిత పరీక్షను డిసెంబర్ 9వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు కమిషన్ తన అధికారిక వెబ్ నోట్‌లో వెల్లడించింది.పరిపాలనాపరమైన కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఏపీపీఎస్సీ పేర్కొంది. అయితే, డిసెంబర్ 2న రాష్ట్రంలో మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికలు జరగనుండటమే ఈ వాయిదాకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఎన్నికల విధుల్లో పాల్గొనాల్సిన ప్రభుత్వ ఉద్యోగులతో పాటు అభ్యర్థులు చేసిన విజ్ఞప్తి మేరకు, రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ విషయాన్ని కమిషన్ దృష్టికి తీసుకువెళ్లింది. ఈ నేపథ్యంలోనే పరీక్ష తేదీని మార్పు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.ఈ మార్పు కేవలం డిసెంబర్ 2న జరగాల్సిన పరీక్షకు మాత్రమే వర్తిస్తుందని, మిగిలిన తేదీల్లో అంటే డిసెంబర్ 1, 3, 4, 5 తేదీల్లో జరగాల్సిన పరీక్షలు యథాతథంగా కొనసాగుతాయని కమిషన్ స్పష్టం చేసింది. వాయిదా పడిన పరీక్షను డిసెంబర్ 9న రెండు సెషన్లలో నిర్వహిస్తారు. ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరిగే సెషన్‌లో కెమికల్ ఇంజనీరింగ్, కామర్స్, కంప్యూటర్ సైన్స్, ఫుడ్ టెక్నాలజీ, జాగ్రఫీ, ఫిలాసఫీ, ఆర్‌జీయూకేటీ తెలుగు తదితర సబ్జెక్టులకు పరీక్ష ఉంటుంది. మధ్యాహ్నం 3:00 నుండి సాయంత్రం 6:00 వరకు ఆర్కియాలజీ, ఆర్కిటెక్చర్, ఈసీఈ, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్, జియోఫిజిక్స్, ఆర్‌జీయూకేటీ ఇంగ్లీష్ వంటి సబ్జెక్టులకు పరీక్ష నిర్వహించనున్నారు.అభ్యర్థులు హాల్ టికెట్లు, ఇతర తాజా సమాచారం కోసం కమిషన్ అధికారిక వెబ్‌సైట్ (జూంఎఫుజూ.స్రశీజ.అఅ)ను క్రమం తప్పకుండా సందర్శించాలని ఏపీపీఎస్సీ సూచించింది.

అమరావతిలో మీడియా సిటీ

రాజధానికి మరో ఆకర్షణ

ఏపీలో యానిమేషన్, గేమింగ్ రంగాల కోసం కొత్త ఏవీజీసీ-ఎక్స్‌ఆర్ పాలసీ

రూ.5,000 కోట్ల పెట్టుబడులు, లక్ష ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యం

పరిశ్రమలకు మూలధన సబ్సిడీ, ఎస్‌జీఎస్‌టీ వాపసు వంటి భారీ ప్రోత్సాహకాలు

2026 నుంచి 2031 వరకు ఐదేళ్ల పాటు పాలసీ



ఆంధ్రప్రదేశ్‌లో యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీ (ఏవీజీసీ-ఎక్స్‌ఆర్) రంగాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రానికి రూ.5,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, లక్ష ఉద్యోగాల సృష్టిని లక్ష్యంగా పెట్టుకుని 'ఏవీజీసీ-ఎక్స్‌ఆర్ విధానం 2026-31'కి తుదిరూపునిచ్చింది. ఇందులో భాగంగా రాజధాని అమరావతిలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన 'మీడియా సిటీ'ని, ప్రత్యేక పార్కును అభివృద్ధి చేయనుంది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈ నెల 10న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నూతన విధానానికి ఆమోదముద్ర పడగా, తాజాగా దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. 2026 నుంచి 2031 వరకు ఐదేళ్ల పాటు అమల్లో ఉండే ఈ పాలసీ ద్వారా ఐదు యాంకర్ యూనిట్లతో పాటు మరో 100 కంపెనీల నుంచి పెట్టుబడులు రాబట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. అమరావతిలోని మీడియా సిటీలో అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి బాధ్యతను ఏపీ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీఆర్‌డీఏ)కు అప్పగించారు.ఈ విధానం ద్వారా రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించే సంస్థలకు ప్రభుత్వం భారీ ప్రోత్సాహకాలను ప్రకటించింది. ఏవీజీసీ-ఎక్స్‌ఆర్ మౌలిక వసతుల కల్పనకయ్యే ఖర్చులో 50 శాతం రాయితీ (గరిష్ఠంగా రూ.2 కోట్లు), పార్కుల అభివృద్ధికి ప్రాజెక్టు వ్యయంలో 25 శాతం (గరిష్ఠంగా రూ.50 కోట్లు) సబ్సిడీని ప్రభుత్వం అందించనుంది. వీటితో పాటు ఐదేళ్ల పాటు వంద శాతం రాష్ట్ర జీఎస్టీ వాపసు, స్టాంప్ డ్యూటీ మినహాయింపు వంటి ప్రయోజనాలు కల్పించనుంది. రూ.200 కోట్ల పెట్టుబడితో కనీసం 200 మందికి ఉపాధి కల్పించే సంస్థలను 'మెగా ప్రాజెక్టులు'గా గుర్తించి ప్రత్యేక రాయితీలు అందజేయనున్నారు.అమరావతిలో సుమారు 200 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఏవీజీసీ-ఎక్స్‌ఆర్ పార్కును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే ఆమోదం పొందిన రోబోటిక్స్, సెమీకండక్టర్ విధానాలతో పాటు ఈ ఏవీజీసీ-ఎక్స్‌ఆర్ పాలసీకి కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ద్వారా.. రాష్ట్రంలో సాంకేతిక రంగం, నవకల్పనల అభివృద్ధికి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టమవుతోంది.

అండాల అక్రమ సేకరణ కేసు - 120 నకిలీ ఆధార్ కార్డులు సృష్టించిన అమిత్ శర్మ ముఠా



మానవ అండాల అక్రమ సేకరణకు సంబంధించిన వ్యవహారంలో అమిత్ శర్మ ముఠా 120 ఫేక్ ఆధార్ కార్డులను సృష్టించినట్లు గుర్తించామని మల్కాజిగిరి పోలీసు కమిషనర్ సుమతి సోమవారం తెలిపారు. తమకు లభిస్తున్న ఆధారాలతో కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు. అమిత్ శర్మ ముఠాకు హైదరాబాద్ లోని 17 ఫర్టిలిటీ కేంద్రాలతో సంబంధాలు ఉన్నట్లు నిర్ధారించామని తెలిపారు. వీటికి సంబంధించిన ఆర్థిక లావాదేవీలతో పాటు అండాల సేకరణకు సంబంధించి జరిగిన వ్యవహారాల డాక్యుమెంట్‌లను పరిశీలిస్తున్నామన్నారు.పోలీసు కస్టడీ విచారణలో అమిత్ శర్మ ముఠా సభ్యులు వెల్లడించిన విషయాలకు సంబంధించిన ఆధారాలను సేకరిస్తున్నామని సీపీ సుమతి తెలిపారు. మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ పరిధిలో మొత్తం 3 కేసులు నమోదు చేసి ఇప్పటి వరకు 9 మందిని అరెస్టు చేశామని తెలిపారు. 14 ఫర్టిలిటీ సెంటర్‌లకు నోటీసులు ఇచ్చామన్నారు. ఈ కేంద్రాలు అండాల సేకరణకు సంబంధించిన పాటించిన నియమ నిబంధనలు, వాటి కోసం సేకరించిన పత్రాలు, ఇతర కేవైసీ డాక్యుమెంట్‌లను పరిశీలిస్తున్నామని చెప్పారు. మరో వైపు డిఎమ్‌అండ్‌హెచ్‌వో అధికారులు కూడా ఈ వ్యవహారంపై విచారణను చేపడుతున్నారని సీపీ స్పష్టం చేశారు."మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ పరిధిలో మొత్తం 3 కేసులు నమోదు చేసి ఇప్పటి వరకు 9 మందిని అరెస్టు చేశాం. 14 ఫర్టిలిటీ సెంటర్‌లకు నోటీసులు ఇచ్చాం. ఈ కేంద్రాలు అండాల సేకరణకు సంబంధించిన పాటించిన నియమ నిబంధనలు, వాటి కోసం సేకరించిన పత్రాలు, ఇతర కేవైసీ డాక్యుమెంట్‌లు పరిశీలిస్తున్నాం. ఆధారాలు సేకరించిన తర్వాత ఫర్టిలిటీ సెంటర్ల పాత్రను తెలుసుకుంటాం.కాపాడిన మహిళలను ఓ ప్రత్యేక కేంద్రంలో పెట్టి వారి హెల్త్ ప్రొఫైల్‌ను సిద్ధం చేస్తున్నామన్నామని సీపీ సుమతి తెలిపారు. ముఠా ఇచ్చిన హార్మోన్ ఇంజక్షన్‌ల ద్వారా వారికేమైనా ఆరోగ్య సమస్యలు తలెత్తాయా, ఆ బాధితుల నుంచి ఎన్ని సార్లు అండాలను సేకరించారనే విషయాలను రాబడుతున్నట్లు వివరించారు. దర్యాప్తులో వెలుగుచూస్తున్న అంశాలతో మరికొన్ని అరెస్టులు ఉంటాయని సీపీ సుమతి పేర్కొన్నారు. ఆ వివరాలను ఇప్పుడే వెల్లడించలేమని త్వరలో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని చెప్పారు.

అక్టోబర్ లో పెరిగిన ద్రవ్యోల్బణం.. వడ్డీ రేట్ల పెంపు ఖాయమేనా..!




అక్టోబర్ లో భారతదేశ హోల్‌సేల్ ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం పెరిగింది. సెప్టెంబర్ లో 11.39 శాతం ఉన్న ద్రవ్యోల్బణం అక్టోబర్ లో 12.29 శాతానికి చేరింది. ఇంధనం, విద్యుత్, ప్రాథమిక వస్తువులు, తయారీ ఉత్పత్తుల ధరలు పెరగడం దీనికి ప్రధాన కారణంగా అంచనా వేస్తున్నారు. వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాత్కాలిక గణాంకాల ప్రకారం అక్టోబర్‌లో మొత్తం వస్తువుల డబ్ల్యూపీఐ 113.3 వద్ద ఉండగా.. సెప్టెంబర్‌లో ఇది 112.5గా ఉంది. ఇంధనం, విద్యుత్ విభాగంలో ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లోని 25.85 శాతం నుంచి అక్టోబర్‌లో 32.84 శాతానికి గణనీయంగా పెరిగింది. ప్రాథమిక వస్తువుల విభాగంలో ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లోని 8.67 శాతం నుంచి 9.24 శాతానికి చేరుకుంది. అయితే తయారీ ఉత్పత్తుల విభాగంలో ద్రవ్యోల్బణం అంతకుముందు నెలలోని 9.76 శాతం నుంచి 9.54 శాతానికి స్వల్పంగా తగ్గింది. అక్టోబర్‌లో ప్రాథమిక వస్తువులు సూచీ 120.6, ఇంధనం, విద్యుత్ సూచీ 115.7, తయారీ ఉత్పత్తుల సూచీ 110.2 వద్ద ఉన్నాయి. ఖనిజ నూనెలు, ముడి పెట్రోలియం, సహజ వాయువు, విద్యుత్, ఆహార పదార్థాలు, ప్రాథమిక లోహాలు, రసాయనాలు, రసాయన ఉత్పత్తులు, ఆహార ఉత్పత్తులు, ఆహారేతర వస్తువులు, వస్త్రాలు, అలాగే రబ్బరు, ప్లాస్టిక్ ఉత్పత్తులు ఈ నెలలో హోల్‌సేల్ ద్రవ్యోల్బణం పెరగడానికి ప్రధాన కారణాలుగా ప్రభుత్వం పేర్కొంది. విద్యార్థులకు గుడ్ న్యూస్.. తెలంగాణలో స్కూళ్లకు ప్రతి శనివారం సెలవు.. 5 రోజుల తరగతుల విధానంపై ప్రతిపాదన.. డబ్ల్యూపీఐ ఫుడ్ ఇండెక్స్ లో ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లోని 8.66 శాతం ఉండగా.. అక్టోబర్‌లో 8.58 శాతానికి తగ్గింది. ప్రాథమిక వస్తువుల పరిధిలోకి వచ్చే ఆహార పదార్థాలు, తయారీ ఆహార ఉత్పత్తులను కలిపి రూపొందించే ఈ ఫుడ్ ఇండెక్స్, లో దాదాపు 25 శాతం వెయిటేజీ ఉంటుంది. మరోవైపు రిటైల్ ద్రవ్యోల్బణం కూడా అక్టోబర్‌లో 6.09 శాతానికి పెరిగింది. గత రెండేళ్లలో తొలిసారిగా రిటైల్ ద్రవ్యోల్బణం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన అప్పర్ లిమిట్ 6 శాతాన్ని దాటింది. హోల్‌సేల్ అండ్ రిటైల్ ద్రవ్యోల్బణం రెండు రకాలుగానూ ఇలా ఎగబాకడం ఆర్థిక నిపుణుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిస్థితులతో రాబోయే డిసెంబర్ నెలలో జరిగే రిజర్వ్ బ్యాంక్ మానిటరీ పాలసీ సమావేశంలో కీలక వడ్డీ రేట్లను పెంచే అవకాశం ఉంది. పెరిగిపోతున్న ధరల కట్టడికి కేంద్ర బ్యాంకు ఎలాంటి కఠిన నిర్ణయాలు తీసుకుంటుందనే దానిపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. ఆర్బీఐ ఇప్పటికే అక్టోబర్ లో రెపో రేటు పెంచింది. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

ఆర్బీఐ కీలక నిర్ణయం 49 ఎన్బీఎఫ్సీల లైసెన్స్ రద్దు..!



ఆర్థిక విషయాల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కఠినంగా వ్యవహరిస్తోంది. తాజాగా దేశం లోని నాన్ బ్యాంకింగ్ ఫైనా న్షియల్ కంపెనీల రిజిస్ట్రేషన్ల విషయంలో ఆర్బీఐ కఠిన నిర్ణయం తీసుకుంది. మొత్తం 63 సంస్థలకు సంబంధించి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను రద్దు చేస్తూ కఠిన నిర్ణయం తీసుకుంది. వీటిలో 49 ఎన్‌బీఎఫ్‌సీల రిజిస్ట్రేషన్లను ఆర్బీఐ స్వయంగా రద్దు చేయగా, మరో 13 ఎన్‌బీఎఫ్‌సీలు, ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (హెచ్‌ఎఫ్‌సీ) తమ రిజిస్ట్రేషన్లను సరెండర్ చేసింది. ఇందుకు సంబంధించి నవంబర్ 16న ఆర్బీఐ ప్రకటన విడుదల చేసింది. రిజర్వ్ బ్యాంక్ చట్టం, 1934లోని సెక్షన్ 45-ఐఏ (6) కింద 49 కంపెనీల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను రద్దు చేసినట్లు ప్రకటించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు 2026 అక్టోబర్ 1 నుంచి 29 మధ్య జారీ అయినట్లు పేర్కొంది. రిజిస్ట్రేషన్లను సరెండర్ చేసిన 14 సంస్థల్లో ఆరు కంపెనీలు ఎన్‌బీఎఫ్‌సీ వ్యాపారం నుంచి వైదొలిగినట్లు తెలిపింది. మరో ఐదు సంస్థలు ఆర్బీఐ నిర్దేశించిన నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ అవసరం లేని అన్‌రిజిస్టర్డ్ టైప్-1 ఎన్‌బీఎఫ్‌సీలుగా వర్గీకరణకు అర్హత సాధించినట్లు పేర్కొంది. మిగిలిన మూడు సంస్థలు విలీనం, రద్దు, స్వచ్ఛందంగా కంపెనీని మూసివేయడం వంటి కారణాలతో చట్టపరమైన ఉనికిని కోల్పోయాయని వివరించింది. రిజిస్ట్రేషన్లను సరెండర్ చేసిన సంస్థల్లో మనీష్ సింధటిక్స్, అమర్ ప్లాజా అండ్ హోల్డింగ్స్, వికానిక్ వ్యాపార్, రైట్ ట్రెజర్ ఫైనాన్స్ అండ్ లీజింగ్, బ్రావో క్యాపిటల్ సర్వీసెస్, సీజీఆర్ మర్కంటైల్ ఫైనాన్స్ ఉన్నాయి. రూ.10 వేలు దాటితే వెంటనే డబ్బులు వెళ్లవా.. గంట పాటు వెయిట్ చేయాల్సిందేనా. కొత్త ప్రతిపాదన.. అలాగే మనిభవ్నం హోమ్ ఫైనాన్స్ ఇండియా, సన్ సోర్స్ లీఫిన్, లియానర్ డిస్ట్రిబ్యూటర్స్ సంస్థల రిజిస్ట్రేషన్లను అవి చట్టపరమైన సంస్థలుగా కొనసాగకపోవడంతో రద్దు చేసినట్లు ఆర్బీఐ పేర్కొంది. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు రద్దయిన సంస్థలు ఆర్బీఐ చట్టంలోని సెక్షన్ 45ప్రకారం ఎన్‌బీఎఫ్‌ఐ వ్యాపార కార్యకలాపాలను నిర్వహించడానికి వీలుండదని కేంద్ర బ్యాంక్ తెలిపింది. ఆర్‌బీఐ ఏదైనా ఎన్‌బీఎఫ్‌సీ లేదా హెచ్‌ఎఫ్‌సీ లైసెన్స్ రద్దు చేసినప్పుడు సామాన్య ప్రజలు కొన్ని ముఖ్యమైన విషయాలు తెలుసుకోవాల్సి ఉంటుంది. లైసెన్స్ రద్దయిన ఈ 63 సంస్థలు ఇకపై ప్రజల నుంచి డిపాజిట్లు సేకరించడం గానీ, కొత్తగా ఎలాంటి రుణాలు ఇవ్వడం గానీ చేయకూడదని ఆర్బీఐ స్పష్టం చేసింది. మీరు గతంలో ఈ సంస్థల నుంచి ఏదైనా లోన్ తీసుకుని ఉంటే, లైసెన్స్ రద్దయినంత మాత్రాన మీ అప్పు మాఫీ కాదని గుర్తుంచుకోవాలి. పాత ఒప్పందం ప్రకారం మీరు మీ ఈఎంఐలను సక్రమంగా చెల్లించాల్సి ఉంటుంది. లేదంటే మీ సిబిల్ స్కోర్ దెబ్బతినే ప్రమాదం ఉంటుందని గమనించుకోవాలి. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

అక్టోబర్‌లో అత్యధిక పెట్టుబడులు ఆకర్షించిన స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్లు ఇవే..!



అక్టోబర్‌లో స్మాల్-క్యాప్ పథకాలలో బంధన్ స్మాల్ క్యాప్ ఫండ్ అత్యధిక పెట్టుబడులను ఆకర్షించింది. కానీ పనితీరులో మాత్రం అంతగా ప్రభావం చూపలేకపోయింది. అక్టోబర్ లో ఇన్వెస్కో ఇండియా స్మాల్‌క్యాప్ మంచి సాధారణ పనితీరు కనబర్చింది. ఇది గణనీయంగా తక్కువ పెట్టుబడులను ఆకర్షించినప్పటికీ, ఇటీవలి కాలంలో మెరుగైన రాబడులను అందించింది. బంధన్, నిప్పన్ ఇండియా స్మాల్ క్యాప్ ఫండ్‌లు ఒక్కొక్కటి 260కి పైగా స్టాక్‌లను కలిగి ఉండగా, ఇన్వెస్కో కేవలం 74 స్టాక్‌లను మాత్రమే కలిగి ఉంది. దీంతో దాని పోర్ట్‌ఫోలియో గణనీయంగా మరింత కేంద్రీకృతమైంది. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా ప్రకారం స్మాల్-క్యాప్ మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు సెప్టెంబర్‌లోని రూ. 9,039 కోట్ల నుంచి అక్టోబర్‌లో 29 శాతం తగ్గి రూ. 6,408 కోట్లకు పడిపోయింది. లార్జ్- మిడ్-క్యాప్ ఫండ్‌లు ఈ విభాగాన్ని అధిగమించి రూ. 8,484 కోట్లను ఆకర్షించాయి. బంధన్ ఫండ్ తర్వాత సమీర్ రాచ్ నిర్వహించే నిప్పన్ ఇండియా స్మాల్ క్యాప్ ఫండ్ రూ. 722.57 కోట్లతో తర్వాతి స్థానంలో నిలవగా, తాహెర్ బాద్వా నిర్వహించే ఇన్వెస్కో ఇండియా స్మాల్‌క్యాప్ ఫండ్ రూ. 681.71 కోట్లను ఆకర్షించింది. ఈ మూడు కలిసి ఈ కేటగిరీలోని నికర పెట్టుబడుల మొత్తంలో దాదాపు 46 శాతం వాటాను కలిగి ఉన్నాయి. అక్టోబర్‌లో మ్యూచువల్ ఫండ్లు కొనుగోలు చేసిన లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్ స్టాక్స్ ఇవే..! ఆస్తుల నిర్వహణ పరంగా నిప్పన్ ఇండియా రూ. 76,902.83 కోట్లతో ఈ మూడింటిలో అతిపెద్దదిగా నిలిచింది. ఇది బంధన్ ఫండ్ పరిమాణానికి రెండింతలు పైగా ఉంది. అక్టోబర్‌లో ఈ మూడు ఫండ్లూ ప్రతికూల రాబడులను నమోదు చేశాయి. కానీ నిప్పన్ ఇండియా 5.84 శాతం, బంధన్ 6.17 శాతం క్షీణించగా, ఇన్వెస్కో 3.05 శాతంతో అతి తక్కువ నష్టాన్ని చవిచూసింది. ఆరు నెలలు, ఒక సంవత్సరం రాబడి ఆలోచిస్తే ఇన్వెస్కో స్మాల్ క్యాప మంచి రాబడి అందించింది. ఆరు నెలల్లో 8.41 శాతం, సంవత్సరంలో 5.90 శాతం రాబడి అందించింది. బంధన్ ఫండ్ మూడేళ్లలో 19.99 శాతంతో అత్యంత బలమైన రాబడిని నమోదు చేసింది. ఐదేళ్ల కాలంలో, ఈ మూడు సంస్థలూ సుమారు 16-16.5 శాతం వార్షిక రాబడులను అందించాయి. సెబీ నిబంధనల ప్రకారం స్మాల్-క్యాప్ మ్యూచువల్ ఫండ్లు తమ ఆస్తులలో కనీసం 65 శాతాన్ని స్మాల్-క్యాప్ స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టాలి. బంధన్‌కు అత్యధికంగా 70.29 శాతం స్మాల్-క్యాప్ ఎక్స్‌పోజర్ ఉండగా, దాని తర్వాత నిప్పన్ ఇండియాకు 67.62 శాతం, ఇన్వెస్కోకు 62.66 శాతం ఉన్నాయి. ఇన్వెస్కోకు అత్యధికంగా 16.86 శాతం మిడ్-క్యాప్ కేటాయింపు ఉండగా, నిప్పన్ ఇండియాకు 13.09 శాతం, బంధన్‌కు 10.01 శాతం ఉన్నాయి. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

ఉద్యోగం దొరకక... రెండు నెలల జీతం ఆఫర్ చేసిన జెన్-జీ!



భారతదేశంలో ఉద్యోగాల కోసం తీవ్రమైన పోటీ నెలకొంది. చదువు పూర్తి చేసుకున్న యువతకు అంత సులభంగా ఉద్యోగాలు దొరకడం లేదు. ఉద్యోగ మార్కెట్ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చెప్పేలా ఓ జెన్-జీ యువకుడు చేసిన ప్రకటన ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. బెంగళూరుకు చెందిన ఓ కంప్యూటర్ సైన్స్ గ్రాడ్యుయేట్, తనకు ఉద్యోగం ఇప్పించిన వారికి తన రెండు నెలల జీతాన్ని పూర్తిగా ఇచ్చేస్తానని రెడ్డిట్‌లో బహిరంగంగా ప్రకటించాడు. ఈ విషయం ఇప్పుడు నెటిజన్ల మధ్య పెద్ద చర్చకు దారితీసింది. చదువు పూర్తి చేసి ఉద్యోగం కోసం వెతుకుతున్న ఎందరో యువకుల్లాగే, ఇతను కూడా ఎన్నో కంపెనీలకు అప్లై చేశాడు. కానీ, స్క్రీనింగ్ ఫిల్టర్లు, తీవ్రమైన పోటీ కారణంగా కనీసం ఇంటర్వ్యూ కాల్స్ కూడా రావడం లేదని వాపోతున్నాడు. యాక్సెంచర్ బోనస్: షాకింగ్ ట్విస్ట్! జీతాల పెంపు కథ ఏమైంది సాధారణ పద్ధతిలో అప్లై చేస్తే ప్రయోజనం లేదని, తనకు లేదా సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగం ఇప్పించిన వారికి నా మొదటి రెండు నెలల జీతాన్ని బహుమతిగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని పోస్ట్ చేశాడు. మామూలు రిఫరల్ రిక్వెస్ట్‌లను ఎవరూ పట్టించుకోకపోవడంతో, ఇలా వినూత్నంగా జీతాన్ని కమీషన్‌గా ఇస్తానని ప్రకటించి అందరి దృష్టిని ఆకర్షించాడు. తనకు సరైన కాంటాక్ట్స్ లేనందున, కంపెనీలలో పలుకుబడి ఉన్నవారు లేదా సరైన ఉద్యోగావకాశాల గురించి తెలిసిన వారు తనకు సహాయం చేయాలని అతను కోరాడు. ఈ జెన్-జీ యువకుడి వింత ప్రకటన ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. తో ఉద్యోగం కోల్పోయిన వారికి మళ్లీ ఆఫర్.. తిరిగి ఉద్యోగంలో చేరమంటున్న కంపెనీలు..కారణం ఏంటంటే.. ప్రస్తుత కఠినమైన జాబ్ మార్కెట్‌లో గ్రాడ్యుయేట్లు పడుతున్న బాధను ఇది స్పష్టంగా చూపిస్తోందని, ఉద్యోగం లేక ఇబ్బంది పడుతున్న వారు తమ నైపుణ్యాలను నిరూపించుకోవడానికి ఎలాంటి హద్దులకైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని ఇది తెలియజేస్తోందని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, అప్పుడే చదువు పూర్తి చేసుకున్న వ్యక్తి తన మొదటి జీతాన్ని వదులుకుంటానని చెప్పడం సరైనది కాదని, సరైన నెట్‌వర్కింగ్, ఓపికతో ఉద్యోగం వెతుక్కోవడమే సరైన మార్గమని కొందరు విమర్శిస్తున్నారు. అయితే, రాకతో ఎంట్రీ-లెవల్ ఉద్యోగాలు అంత సులభంగా దొరకడం లేదు. దీనివల్ల, ఉద్యోగం సంపాదించి ఒక కంపెనీలోకి అడుగుపెట్టడం అంత తేలికైన విషయం కాదు. ఈ యువకుడి పోస్ట్, నేటి టెక్నాలజీ రంగంలో ఉద్యోగాల కోసం పోటీ ఏ స్థాయికి చేరిందో, తమ భవిష్యత్తు కోసం యువత ఎలాంటి తీవ్రమైన ప్రయత్నాలకైనా వెనుకాడటం లేదో చూపిస్తోంది.

హైదరాబాదీలకు అలర్ట్.. నవంబర్ 30న ఆటోల బంద్..



మహాత్మా గాంధీ తెలంగాణ ఆటో డ్రైవర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నవంబర్ 30న హైదరాబాద్‌లో ఒక రోజు బంద్‌కు పిలుపునిచ్చింది. 15 రోజుల్లోగా సవరించిన ఆటో మీటర్ ఛార్జీలను అమలు చేయాలని, లేకపోతే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాజీనామా చేయాలన్నారు. నవంబర్ 15, ఆదివారం నాడు హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్‌లో విలేకరుల సమావేశంలో జేఏసీ కన్వీనర్ మహమ్మద్ అమానుల్లా ఖాన్ మాట్లాడారు. గ్రీన్ క్యాబ్‌లు తమ జీవితాలను నాశనం చేస్తున్నాయని ఆరోపిస్తూ, వాటిపై తక్షణమే నిషేధం విధించాలని డిమాండ్ చేశారు. ఆటో బ్లాక్ మార్కెట్ రాకెట్‌పై ఉక్కు చర్య తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12,000 చొప్పున మొత్తం రూ.36,000 చెల్లించాలని కూడా కమిటీ డిమాండ్ చేశారు. బెంగళూరులో మాదిరిగా నగరంలో కూడా ద్విచక్ర వాహన ట్యాక్సీలను నిషేధించాలని ఆయన అన్నారు. సెప్టెంబర్‌లో దాడికి గురైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆటో డ్రైవర్ మహమ్మద్ ముకరం కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం అందించాలని కూడా ఈ సంస్థ కోరింది. అంతకుముందు, ఈ సంఘం ఆగస్టులో సమ్మెను ప్రకటించింది. కానీ రవాణా శాఖ మంత్రితో సమావేశం అనంతరం దానిని విరమించుకుంది. పొన్నం ప్రభాకర్ తమ డిమాండ్లకు సానుకూలంగా స్పందించారని జేఏసీ ఒక ప్రకటనలో తెలిపింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌కు వాటర్ షాక్.. నీటి కోసం మూడు రెట్లు అధికంగా చెల్లిస్తున్న బిల్డర్లు.. ఉచిత బస్సుల వల్ల తమ ఉపాధి తీవ్రంగా దెబ్బతిన్నదని ఆటో డ్రైవర్లు పేర్కొంటున్నారు. అందరు బస్సు ఎక్కి వెళ్లిపోవడం వల్ల ఇప్పుడు ఆటోలు ఎవరు ఎక్కడం లేదన చెబుతున్నారు. బస్సులు లేని ఏరియాల్లో మాత్రమే గిరాకీ ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు ఈ ట్యాక్సీలు వస్తే అందరూ తక్కువ ధరలో వచ్చే ట్యాక్స్ లు బుక్ చేసుకుంటారని.. ఫలితంగా తమ ఉపాధి మరింత దెబ్బతింటుందని చెబుతున్నారు. జిల్లా రిజిస్ట్రేషన్ ఆటోలను హైదరాబాద్ తిప్పుతున్నారని తెలిపారు. వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే చాలా మంది ఆటో డ్రైవర్లు ఎక్కువ ధరలు తీసుకుంటున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

ఒక్క రోజే 13 శాతానికి పైగా పడిపోయిన కేన్స్ టెక్నాలజీ షేర్లు..!



కేన్స్ టెక్నాలజీ ఇండియా షేర్లు సోమవారం సెషన్‌లో 20 శాతం వరకు పతనమయ్యాయి. వరుస లోయర్ సర్క్యూట్‌లను తాకిన ఈ షేర్లు కొంత మేర పుంజుకుని నవంబర్ 16న 13.1 శాతం నష్టంతో ముగిశాయి. ఈ ఎలక్ట్రానిక్స్ తయారీ సేవల సంస్థ, ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో లాభం, ఆపరేటింగ్ మార్జిన్‌లలో భారీ క్షీణతను నివేదించింది. స్మార్ట్ మీటరింగ్ వ్యాపారం సరిగా లేకపోవడం, పెరుగుతున్న ఏకీకృత నికర అప్పు వల్ల నిరాశాజనకమైన ఆపరేటింగ్ పనితీరు కనబర్చిందని బ్రోకరేజ్ లు పేర్కొన్నాయి. కేన్స్ టెక్నాలజీ షేర్లు ఇంట్రాడే కనిష్ట స్థాయి రూ. 2,744 నుంచి కోలుకుని ఒక్కో షేరుకు రూ. 2,980 వద్ద స్థిరపడ్డాయి. ఇంట్రాడేలో ఈ షేరు 20 శాతం పడిపోయింది. మిడ్‌క్యాప్ సూచీలో ఈ కంపెనీ ఎక్కువగా నష్టపోయింది. 2026లో ఇప్పటివరకు ఈ స్టాక్ 24.4 శాతం నష్టపోయింది. ఇదే కాలంలో 3.3 శాతం క్షీణించిన బెంచ్‌మార్క్ నిఫ్టీ 50 కంటే ఇది చాలా వెనుకబడి ఉంది. కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 20,000 కోట్లకు పైగా కొనసాగుతోంది. నవంబర్ 15, ఆదివారం నాడు కంపెనీ తన 27 రెండో త్రైమాసిక ఆదాయాల ప్రకటనను విడుదల చేసిన తర్వాత షేర్ల అమ్మకాలు తీవ్రంగా జరిగాయి. గత ఏడాది ఇదే త్రైమాసికంలో రూ. 118.2 కోట్లుగా ఉన్న ఏకీకృత నికర లాభం, గతేడాదితో పోలిస్తే 61.6 శాతం తగ్గి రూ. 45.4 కోట్లకు పడిపోయింది. స్టాక్ మార్కెట్ క్లోజింగ్ బెల్.. పాత రికార్డును బద్దలు కొట్టిన బ్యాంక్ నిఫ్టీ.. లాభాల్లో ముగిసిన షేర్ మార్కెట్ కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం గతేడాది రూ. 912 కోట్ల నుంచి 4.4 శాతం స్వల్పంగా పెరిగి రూ. 952.2 కోట్లకు చేరింది. అయితే వడ్డీ, పన్ను, తరుగుదల, అమోర్టైజేషన్‌కు ముందు ఆదాయాలు 16.2 శాతం తగ్గి రూ. 150 కోట్ల నుంచి రూ. 125.6 కోట్లకు పడిపోయాయి. కంపెనీ ఎబిట్డా మార్జిన్ గతేడాది 16.4 శాతం నుంచి 13.2 శాతానికి పదునుగా తగ్గింది. సీఎల్ఎస్ఏ కేన్స్ టెక్నాలజీపై తన 'హోల్డ్' రేటింగ్‌ను కొనసాగించింది. ఒక్కో షేరుకు రూ. 3,580 లక్ష్య ధరను నిర్దేశించింది, ఇది శుక్రవారం ముగింపు ధర నుండి సుమారు 4 శాతం పెరుగుదలను సూచిస్తుంది. సమీకృత అంచనాలకు తగ్గట్టుగా లేదని, ఇది కంపెనీ స్మార్ట్ మీటరింగ్ విభాగమైన ఇస్క్రామెకోలో కార్యకలాపాలు తగ్గుముఖం పట్టిందని కంపెనీ బ్రోకరేజ్ పేర్కొంది. అయితే స్టాండ్‌అలోన్ వ్యాపారంలో గణనీయంగా బలమైన పనితీరును బ్రోకరేజ్ హైలైట్ చేసింది. ఇక్కడ ఎబిట్డా 46 శాతం పెరిగి, అంచనాలను మించిపోయింది. జేపీమోర్గాన్, కేన్స్ టెక్నాలజీపై తన 'న్యూట్రల్' రేటింగ్‌ను కొనసాగిస్తూ ఒక్కో షేరుకు రూ. 3,150 టార్గెట్ ధరను నిర్దేశించింది. ఇది శుక్రవారం ముగింపు ధర నుంచి దాదాపు 8 శాతం తగ్గుదలను సూచిస్తుంది. యాజమాన్యం నికర వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను తగ్గించడంపై దృష్టి సారించడంతో, స్మార్ట్ మీటరింగ్ వ్యాపారం నుంచి వాటా తగ్గడమే ఆదాయాల నిరాశకు ప్రధాన కారణమని బ్రోకరేజ్ పేర్కొంది. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.





ఆది సాయికుమార్ కొత్త సినిమా.. ఆసక్తిగా టైటిల్

ఆది సాయికుమార్ హీరోగా వస్తోన్న లేటెస్ట్ మూవీ అరుంధతి నక్షత్రం. ఈ చిత్రంలో మేఘు శెట్టి, మధు దామరాజు హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో డైరెక్టర్ రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని 7 పి.ఎం. ప్రొడక్షన్స్, శ్రీ చక్ర మూవీస్ ఎల్ఎల్పీ బ్యానర్స్‌పై సందీప్ అగరం, అష్మిత రెడ్డి బాసాని, డా.సూర్యకాంతి కూచిభొట్ల నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ షూటింగ్ హైదరాబాద్‌లో గ్రాండ్‌గా ప్రారంభమైంది. ఈ మూవీ పూజా కార్యక్రమంలో ముహూర్తపు సన్నివేశానికి నటుడు సాయి కుమార్ క్లాప్ ఇచ్చారు. ప్రొడ్యూసర్స్ రమేష్ పుప్పాల, సూర్యకాంతి కూచిభొట్ల కెమెరా స్విచ్ఛాన్ చేశారు. చిత్ర నిర్మాతలు స్క్రిప్ట్ అందించారు. ఈ మూవీ ఆది సాయికుమార్ కెరీర్‌లో 28వ సినిమాగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా అనౌన్స్ మెంట్ స్పెషల్ వీడియో గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ వీడియో చూస్తుంటే ఒక మంచి రూరల్ ఫ్యామిలీ డ్రామా అని అర్థమవుతోంది. ఈ నెలలోనే అరుంధతి నక్షత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ చిత్రానికి సురేశ్ బొబ్బిలి సంగీతమందిస్తున్నారు.

రామాయణం బాక్సాఫీస్ సునామీ.. సెకండ్ సండే రూ.75 కోట్ల వసూళ్లు ధురంధర్ 2 రికార్డు బద్దలు!



బాక్సాఫీస్ వద్ద 'రామాయణం పార్ట్ 1' ప్రభంజనం కొనసాగుతోంది. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ విజువల్ వండర్ కలెక్షన్ల విషయంలో సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, నేచురల్ బ్యూటీ సాయి పల్లవి సీతాదేవిగా, రాకింగ్ స్టార్ యశ్ రావణుడిగా నటించిన ఈ చిత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. దీపావళి పండుగ సందర్భంగా విడుదలైన ఈ సినిమా మొదటి వారంలోనే భారీ వసూళ్లు సాధించగా, రెండో వారాంతంలోనూ అదే జోరును కొనసాగించింది. ముఖ్యంగా రెండో ఆదివారం నమోదైన కలెక్షన్లు ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ క్రమంలోనే 'ధురంధర్ 2' పేరిట ఉన్న సెకండ్ సండే రికార్డును కూడా రామాయణం అధిగమించినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. 'రామాయణం' సినిమా రెండో వారాంతంలోనూ బాక్సాఫీస్ వద్ద తన ఆధిపత్యాన్ని చాటుకుంది. నవంబర్ 15, ఆదివారం ఈ చిత్రం భారతదేశంలో సుమారు రూ.75 కోట్ల నెట్ వసూళ్లు సాధించినట్లు సాక్నిల్క్ గణాంకాలు వెల్లడించాయి. అంతకుముందు శనివారం నమోదైన రూ.72.90 కోట్లతో పోలిస్తే ఆదివారం కలెక్షన్లు మరింత పెరగడం విశేషం. సాధారణంగా సినిమాలకు మొదటి వారాంతం తర్వాత వసూళ్లు తగ్గుతుంటాయి. కానీ 'రామాయణం' విషయంలో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితి కనిపిస్తోంది. రెండో ఆదివారం కూడా ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో థియేటర్లకు రావడంతో ఈ సినిమా మరో అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. రెండో ఆదివారం అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల జాబితాలో 'రామాయణం' సరికొత్త రికార్డును నమోదు చేసింది. ఇప్పటివరకు ఈ విషయంలో 'ధురంధర్ 2' సాధించిన రూ.68 కోట్ల వసూళ్లు రికార్డుగా ఉన్నాయి. అయితే రామాయణం రెండో ఆదివారం రూ.75 కోట్లు సాధించినట్లు వచ్చిన గణాంకాలతో ఆ రికార్డు బద్దలైంది. దీంతో రెండో ఆదివారం అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాల జాబితాలో రామాయణం అగ్రస్థానానికి చేరినట్లు ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా రెండో వారంలోనూ కలెక్షన్లు పెరుగుతుండటం ఈ సినిమా బాక్సాఫీస్ బలాన్ని తెలియజేస్తోంది. 'రామాయణం' సినిమా వసూళ్ల జోరు ఇతర భారీ చిత్రాల లైఫ్‌టైమ్ కలెక్షన్లపై కూడా ప్రభావం చూపిస్తోంది. ఇప్పటివరకు ఈ చిత్రం భారత్‌లో సుమారు రూ.760.60 కోట్ల నెట్ వసూళ్లు సాధించినట్లు సాక్నిల్క్ గణాంకాలు వెల్లడించాయి. ఈ క్రమంలో షారుఖ్ ఖాన్ నటించిన 'జవాన్' రూ.643.87 కోట్ల లైఫ్‌టైమ్ నెట్ కలెక్షన్లను అధిగమించింది. అలాగే రాజ్‌కుమార్ రావ్ నటించిన 'స్త్రీ 2' రూ.625.27 కోట్లు, విక్కీ కౌశల్ 'ఛావా' రూ.601.57 కోట్లు, షారుఖ్ ఖాన్ 'పఠాన్' రూ.544.28 కోట్లు, రణ్‌బీర్ కపూర్ 'యానిమల్' రూ.556.36 కోట్ల వసూళ్లను కూడా దాటేసినట్లు సమాచారం. ఒకే సినిమాతో ఇన్ని భారీ చిత్రాల రికార్డులను అధిగమించడం ఇప్పుడు బాలీవుడ్‌లో పెద్ద చర్చగా మారింది.

తేజ సజ్జా నిశ్చితార్థం.. తెలంగాణ గవర్నర్ స్పెషల్ విషెస్



టాలీవుడ్ యువ హీరో తేజ సజ్జా త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్నారు. ఆయన నిశ్చితార్థ వేడుక హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ తాజ్ కృష్ణ హోటల్‌లో ఘనంగా జరిగింది. ఇప్పటికే పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఈ వేడుకకు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. తాజాగా తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా సైతం ఈ వేడుకకు విచ్చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ శివప్రతాప్ శుక్లా కాబోయే దంపతులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వారి వైవాహిక జీవితం ప్రేమ, సంతోషం, సామరస్యంతో నిండాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు నెట్టింట సందడి చేస్తున్నాయి.



ఆకాశంలో ఓ తార ట్రైలర్ విడుదల.. అమ్మాయి కలకు అండగా దుల్కర్ సల్మాన్..!

మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ తెలుగు ప్రేక్షకులకు కూడా ఎంతో చేరువయ్యారు. ఆయన నటించే సినిమాలకు తెలుగులోనూ మంచి ఆదరణ లభిస్తోంది. ఈ క్రమంలో ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా తెలుగు చిత్రం 'ఆకాశంలో ఓ తార' ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. నవంబర్ 20న ఈ సినిమా తెలుగు, మలయాళం, హిందీ, తమిళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్రబృందం తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌తో ఆసక్తిని పెంచిన ఈ సినిమా.. ట్రైలర్‌తో ప్రేక్షకుల్లో మరింత అంచనాలను పెంచుతోంది. ఈ చిత్రంలో సాత్విక వీరవల్లి ..కల్పన అనే గ్రామీణ యువతి పాత్రలో కనిపించనుంది. చిన్న గ్రామంలో జీవించే కల్పనకు వ్యోమగామి కావాలనే పెద్ద కల ఉంటుంది. తన పరిస్థితులు, ఎదురయ్యే అడ్డంకులు ఎన్ని ఉన్నా ఆ లక్ష్యాన్ని సాధించాలని ఆమె పట్టుదలగా ప్రయత్నిస్తుంది. ఈ ప్రయాణంలో కృష్ణ అనే పాత్రలో నటించిన దుల్కర్ సల్మాన్ ఆమెకు అండగా నిలుస్తాడు. కల్పన కలను నిజం చేయడానికి కృష్ణ ఎలా తోడ్పడ్డాడు? ఆమె ఎదుర్కొన్న సవాళ్లను అధిగమించేందుకు ఎలా సహాయం చేశాడు? అనే అంశాల చుట్టూ ఈ కథ సాగనుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాల ద్వారా సినిమా కథలోని ప్రధాన అంశాలు ప్రేక్షకులకు కొంతవరకు పరిచయమయ్యాయి. తాజాగా వచ్చిన ట్రైలర్ మాత్రం కథలోని భావోద్వేగాలను మరింత బలంగా చూపించింది. ముఖ్యంగా ఓ సాధారణ గ్రామీణ అమ్మాయి అంతరిక్షంలోకి వెళ్లాలనే అసాధారణమైన కలను సాకారం చేసుకోవడానికి చేసే ప్రయత్నాలు ఆకట్టుకుంటున్నాయి. ఆమెకు అండగా నిలిచే కృష్ణ పాత్ర సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ట్రైలర్‌ను ఆసక్తికరంగా కట్ చేశారు. హృదయాన్ని తాకే సంభాషణలు, మనసుకు హత్తుకునే నేపథ్య సంగీతం కథకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. కల్పన కల, ఆమె ప్రయాణంలో ఎదురయ్యే కష్టాలు, కృష్ణ ఇచ్చే ధైర్యం.. ఇలా ప్రతి అంశాన్ని భావోద్వేగభరితంగా చూపించారు. ట్రైలర్ చూస్తుంటే వెండితెరపై ఈ కథను చూడాలనే ఆసక్తి కలుగుతోంది. ఈ సినిమాలో దుల్కర్ సల్మాన్, సాత్విక వీరవల్లితో పాటు శ్రుతి హాసన్, స్వాసిక, మురళీ శర్మ, రుహానీ శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నటీనటుల ప్రదర్శనలు కూడా సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా కనిపిస్తున్నాయి. నిర్మాణ విలువలు రిచ్‌గా ఉండటంతో పాటు, కథకు తగ్గట్టుగా విజువల్స్‌ను రూపొందించినట్లు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. 'ఆకాశంలో ఓ తార' చిత్రానికి పవన్ సాదినేని దర్శకత్వం వహిస్తున్నారు. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా, లైట్‌బాక్స్ మీడియా, వైజయంతీ మూవీస్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ సినిమా నవంబర్ 20న తెలుగు, మలయాళం, హిందీ, తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఇంట్లో దెయ్యం ఉందని భయపడిన శృతి హాసన్..

కదిలే బొమ్మతో వణికిపోయా అంటూ షాకింగ్ కామెంట్స్!



దెయ్యాలు, ఆత్మలు, అతీంద్రియ శక్తులు ఉన్నాయా? లేవా? అనే ప్రశ్నకు ఇప్పటికీ స్పష్టమైన సమాధానం లేదు. పారానార్మల్ యాక్టివిటీస్ గురించి ప్రపంచవ్యాప్తంగా ఎన్నో కథలు, అనుభవాలు ప్రచారంలో ఉన్నాయి. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు కొందరు తమ జీవితాల్లో ఎదురైన వింత సంఘటనలను పలు సందర్భాల్లో వెల్లడించారు. తాజాగా ఈ జాబితాలో స్టార్ హీరోయిన్ శృతి హాసన్ కూడా చేరారు. తన ఇంట్లో ఓ బొమ్మ కారణంగా ఎదురైన భయానక అనుభవాన్ని ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆ బొమ్మ తనకు నిద్రలేని రాత్రులను మిగిల్చిందని, చివరకు దాన్ని ఇంటి నుంచి బయటకు పంపించాల్సి వచ్చిందని వెల్లడించారు. ప్రస్తుతం ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తనకు ఎదురైన వింత అనుభవం గురించి శృతి హాసన్ మాట్లాడుతూ.. చెన్నైలోని తన ఇంట్లో కొన్ని సందర్భాల్లో ఏవో అదృశ్య శక్తులు ఉన్నట్లు అనిపించేదని చెప్పారు. అయితే ప్రతిసారీ ఇలాంటి అనుభవాలు ఎదురుకాలేదని, కొన్ని ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే వింత సంఘటనలు జరిగేవని వెల్లడించారు.తన దగ్గర మనిషి పరిమాణంలో ఉండే ఓ బొమ్మ ఉండేదని, దానికి ఫియోనా అని పేరు పెట్టుకున్నానని తెలిపారు. తన స్నేహితులు ఇంటికి వచ్చినప్పుడు కూడా ఆ బొమ్మను పలకరించేవారని చెప్పారు. అంతేకాకుండా ఆ బొమ్మను అల్మారాలో పెట్టి దానిపై రకరకాల బొమ్మలు గీస్తూ ఉండేవారట. మొదట్లో అదొక సాధారణ బొమ్మగానే భావించినప్పటికీ, ఆ తర్వాత జరిగిన కొన్ని సంఘటనలు తనను తీవ్రంగా భయపెట్టాయని శ్రుతి వివరించారు. ఆ బొమ్మ విషయంలో తనకు ఎదురైన అత్యంత భయానక అనుభవాన్ని కూడా శ్రుతి హాసన్ వెల్లడించారు.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040